RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి / MALKAJGIRI | సంపుటి : 2 / VOLUME : 2 | సంచిక : 260 / ISSUE NO : 260 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ / EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, ఏప్రిల్, 5, 2025 / Saturday, April,5, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- / PAGES : 8 RS : 4 /-

# కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటాం

## అనుమానాలు, ఆందోళనలకు చెక్ పెట్టేవిధంగా ప్రణాళికలు : సీఎం



**హైదరాబాద్,ఏప్రిల్ 04:,తెలంగాణ దిశ:** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కమిటీ ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామనిప్రభుత్వం ప్రకటించింది. హెచ్‌సీయూ కార్యవర్గం, స్టూడెంట్ యూని యన్స్, మేదావులు, పర్యావరణ వేత్తలతో సంప్రదింపుల యోచనలో కమిటీ ఉంది. అపోహాలు,అనుమానాలు, ఆందోళనలకు చెక్ పెట్టేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసేలా సర్కార్ సరికొత్త ఆలోచనలు చేయనుంది. సమస్య సద్దుమణిగాకంచ గచ్చిబౌలి భూములలో కొత్త ప్రాజెక్టుకు సర్కారు ప్లాన్‌చేస్తోంది. కాగా.. ఇదే అంశంపై నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎస్‌తో సమావేశ మయ్యారు. ఇదిలాఉండగా.. కంచ గచ్చిబౌలి భూవివాదాన్ని పరిష్కరి ంచేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రుల తో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు,జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతిఒక్కరితో చర్చిస్తుంది. ఈమేరకుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్లశ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది.

“1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీభూ యాజమాన్య హక్కు లు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు.



## గందరగోళం నడుమే.. లోక్‌సభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:** లోక్‌సభలోసమావేశాలు ముగిశాయి. సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. జనవరి 31 నుంచి శుక్రవారం వరకు జరిగిన సమావేశాల్లో మొత్తం 16 బి ల్లులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్(సవ రణ) బిల్లు– 2025తో సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ చేసిన విమర్శలపై దుమారం రేగింది. ఇవాళ ఉదయం సభ ప్రారంభమైన వెంటనే ప్రజాస్వామ్యంపై సోనియా చేసిన వ్యాఖ్యలకుగానూ క్షమాపణ చెప్పాలని అధికారపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో తొలుత సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా బడ్జెట్ సమావేశాల ముగింపు ప్రసంగాన్ని చదివి వినిపించారు. సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో సభ ఉత్పాదకత118 శాతం కంటే ఎక్కువ ఉందన్నారు. స్పీకర్ ప్రసంగ సమయంలో నూ ప్రతిపక్షనేతలు ఆందోళన కొనసాగించారు. ప్రతి పక్షనేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వకుండా వివక్షచూపించారంటూ నినాదాలు చేశారు. ఎలాంటి చర్చ చేపట్టకుండానే బలవంతంగా వక్ఫ్ బిల్లుకు ఆమో దం తెలిపారని విమర్శించారు. వివిధ శాఖలకు సంబం ధించిన గ్రాంట్లు, ఆర్థిక బిల్లులకుకూడా లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో బడ్జెట్ ప్రక్రియ ముగినట్లు సభాపతి ప్రకటించారు.

### సోనియా గాంధీ

## మాఫీ మాంగో..

### లోక్ సభలో బీజేపీ ఎంపీల నినాదాలు..!



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:** వక్ఫ్ బిల్లు పై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీచేసిన వ్యాఖ్యలపై బీజేపీ గుర్రుగా ఉంది. ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా క్షమాపణలు చెప్పాలంటూ బీజేపీ ఎంపీలు లోక్ సభలో డిమాండ్ చేశారు. బీజేపీ విభజన రాజకీయాలు చేస్తుందన్న సోనియా ఆరోపణలను రాజ్యాంగంపై దాడి అని అధికార పార్టీ ఎంపీలు మండిపడ్డారు. బీజేపీ సభ్యులు “సోనియా గాంధీ మాఫీ మాంగో” (సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలి)అని నినాదాలు చేశారు. మరోవైపు, ప్రతిపక్ష సభ్యులు అమెరికా సుంకాల అంశాన్ని లేవెనత్తారు.

సుంకాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో,శుక్రవారం లోక్ సభ కార్యకలాపాలు కొ ద్దిసేపు వాయిదా పడ్డాయి. మరోవైపు, గురువారం సంవిధాన్ సదన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియా కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు. అంతేకాక.. ఈ బిల్లుతో సమాజంలో శాశ్వత విభజన తీసుకురావడానికి బీజేపీ ప్రయత్నిస్తుందని ఆమె ఆరోపించారు.

# స్టాలిన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

## నీట్ వ్యతిరేక బిల్లు తిరస్కరణ

చెన్నై,ఏప్రిల్ 04:తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నీట్ ప్రవేశ పరీక్ష నుంచి తమిళనాడును మినహాయించాలంటూ పంపిన వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. 2021, 2022లో రాష్ట్ర శాసనసభ రెండుసార్లు నీట్ వ్యతిరేక బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించింది. అప్పటి నుంచి పెండింగ్‌లోనే ఉంది. తాజాగా శాసనసభలో స్టాలిన్ మాట్లాడుతూ.. నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి తిరస్కరించినట్లు చెప్పారు.అన్ని ఆధారాలతో కేంద్రానికి పంపించినట్లు స్టాలిన్ తెలిపారు. అయినా కూడా నీట్ నుంచి తమిళనాడును మినహాయించేందుకు కేంద్రం నిరాకరించిందని పేర్కొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలను అవమానించడమే బీజేపీ ఉద్దేశమని తెలిపారు. అయినా కూడా కేంద్రంపై పోరాటాన్ని ఆపే దిలేదన్నారు. న్యాయపరంగా



పోరాడేందుకు సిద్ధపడుతున్నట్లు చెప్పారు. న్యాయపుణులను సంప్రదిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇప్పటికే త్రిభాషా విధానం, డీలిమిటేషన్‌పై కేంద్రంతో స్టాలిన్ ప్రభుత్వం పోరాడు తోంది. పార్లమెంట్ ఉభయ సభల వేదికగా డీఎంకే పోరాటం చేస్తోంది.

# రేవంత్ వైఫల్యాలను ఎండగట్టండి

## - బిఆర్ఎస్ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



**హైదరాబాద్,ఏప్రిల్ 04:,తెలంగాణ దిశ:** 15 నెలల రేవంత్ పాలనలోని వైఫల్యాలను మరింత సమర్దవంతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని బిఆర్‌ఎస్ అదినేత కెసిఆర్ పార్టీ నేతలను కోరారు.. ఇప్పటికే కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఇక ఉపేక్షించాల్సి అవసరం లేదని తేల్చి చెప్పారు.. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నేడు ఎర్రవెల్లి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ మహాసభ గురించి నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జన సమీకరణతో పాటు పలు కీలక అంశాలపై కేసీఆర్ వారితో చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, ప్రజాపాలన అంటూ ప్రజలను కాంగ్రెస్ సర్కార్ అష్టకష్టాలకు గురిచేస్తున్నదని అన్నారు.. పథకాలలో కోతలు పెడుతూ ప్రజలను ఇబ్బంది పెడతున్నదని అన్నారు.. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేదని కెసిఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాలనే గ్రామ స్థాయి ప్రజలకు సైతం తెలిసి విధంగా గులాబీ శ్రేణులు ప్రచారం చేయాలని పిలుపు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్, వాణిదేవి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్, ముఠా జైసింహా, మాజీ చైర్మన్ క్రిశాంక్ మన్నెతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం ఇందిరమ్మ రాజ్యం?: హరీశ్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్ 04:,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ సియూకు సంబంధించిన భూముల విషయంలో ఫేక్ ఫోటోలు, వీడియోలను బిఆర్‌ఎస్‌ఐటి సెల్,కార్యకర్తలు సోషల్ మీడియాలోవైరల్ చేశారనే ఆరోపణలపై పోలీసులు పలువురిపై కేసులు నమోదుచేశారు. ఈ క్రమంలోహరీశ్ రావు.. కాంగ్రెస్‌సర్కార్ పైఎక్స్ వేదికగా తీవ్రంగా మండిపడ్డారు.“బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీ డియా వారియర్స్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం. హెచ్ సియూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యా ర్థులు, బిఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు బనాయించారు. నేడు నల్లగొండ జిల్లా,మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రాముని అక్రమంగా పోలీస్ స్టేషన్ లోనిర్బంధించారు. ప్రభుత్వవైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా?. ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం?.అ క్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రభుత్వ వైద్యులపై ప్రజలకు నమ్మకం కలగాలి:మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఏప్రిల్ 04:,తెలంగాణ దిశ:** పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు డాక్టర్లపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య నిపుణులు,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందితో మంత్రి సీతక్క అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యంపై పీహెచ్సీల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్లుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు ప్రేమ, ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్లతో సమానమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తే రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు చట్ట విరుద్ధం..

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఎంపీ అసద్

**హైదరాబాద్,ఏప్రిల్ 04:,తెలంగాణ దిశ:** వక్ఫ్ సవరణ బిల్లు చట్టవిరుద్ధం అంటూ ఎంఐఎం పార్టీ చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు శుక్రవారం వక్ఫ్ సవరణ బిల్లును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. వక్ఫ్ భూములు లాక్కునే కుట్రకు కేంద్రం పూనుకుందని ఆరోపించారు. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.



# ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి: సీపీ సుధీర్ బాబు

**నేరేడ్ మెట్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :ప్రశాంత వాతావరణంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. శుక్రవారం శ్రీ రామ నవమి వేడుకల సందర్భంగా చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, ఏసిపిలు ఇతర అధికారులతో నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో శ్రీ రామ నవమి వేడుకల సమయంలో మత సామరస్యం కాపాడేలా, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే శోభాయాత్ర వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. తమ పరిధిలో మతసామరస్యానికి కృషి చేస్తున్న వివిధ వర్గాల మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యుల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ విభాగపు అధికారులు, సిబ్బంది శోభాయాత్ర ఊరేగింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ టీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఊరేగింపుల్లో పాల్గొనే సమయంలో మహిళలు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా తమ పండుగలు జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ పోటీల నిర్వహణ భద్రతా ఏర్పాట్లకు సంబంధించి కమిషనర్ పలు సూచనలు చేశారు. స్టేడియం పరిసరాలలో ఉన్న సిసి టీవీల ద్వారా నిరంతర నిఘా ఉండాలని, భారీ స్థాయిలో ప్రేక్షకులు హాజరవుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్



ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ జీ నరసింహారెడ్డి, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ నరసింహా రెడ్డి, డీసీపీ ట్రాఫిక్–1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్–2 శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి శ్యామ్ సుందర్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపల్ కమిషనర్ కు ప్రశంసా పత్రం




**నాగారం, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :నాగారం మున్సిపాలిటీ పరిధిలో 80 శాతం ఆస్తి పన్నులను వసూలు చేసిన సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డికి మున్సిపల్ ఉన్నతాధికారులు ప్రశంసా పత్రం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని డాక్టర్ ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో మున్సిపల్ ఉన్నతాధికారులతో పారిశుద్ధ్యం, ఆస్తి పన్ను, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ లో మంచి వసూలు సాధించినందుకు గాను కమిషనర్ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీదేవి చేతుల మీదుగాకు ప్రశంసా పత్రం అందజేశారు. ఆస్తిపన్ను అవసరకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడం వల్ల పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు.

# ప్రజాపాలన కేంద్రాలలో రాజీవ్ యువ వికాస దరఖాస్తులు సమర్పించవచ్చు

## - జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :ప్రజాపాలన కేంద్రాల వద్ద ఆన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా (స్థానిక సంస్థలు) తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడుతూ సెలవు రోజులలో కూడా ప్రజాపాలన కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనారిటీ ఉద్యోగుల కు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్లతో జరిగిన టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. సెలవు రోజులలో కూడా ఈ కేంద్రాలు పని చేస్తాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆఫ్ లైన్ లో స్వీకరించిన ధరఖాస్తులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి జాగ్రత్తగా భద్ర పరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ దరఖాస్తులు ఏమి రావడంలేదని,



మైనారిటీ వర్గాలలో ఎక్కువ మందికి లబ్ది కలిగేలా చూడాలని కోరారు. ఇందుకోసం మైనారిటీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మత పెద్దలు, మసీదులు, చర్చిలలోఈ పథకం గురించి ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ స్థాయిలలో ప్రచారం చేసి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతులకు, 5 శాతం దివ్యాంగులకు కూడా ఈ పథకంలో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆయా వర్గాల వారు దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు.

# సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

## - మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :సన్నబియ్యం పంపిణీలో ఎటువంటి అలస్యం జరగకుండా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పౌరస రఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయితో కలిసి స్టేజి వన్ కాంట్రాక్టర్స్ తో సన్నబియ్యం పంపిణి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు రేషన్ షాపులకు సన్న బియ్యం ఎంతవరకు పంపిణీ జరిగిందో తెలుసుకున్నారు. అదే విధంగా మిగిలిన సన్న బియ్యాన్ని ఎప్పటి వరకు సరఫరా చేస్తారని ప్రశ్నించారు. జిల్లాలోని గోదాముల్లో నిలువ ఉన్న సన్నబియ్యం వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ పై పలు సలహాలు సూచనలు అందజేశారు. బియ్యాన్ని సకాలంలో గోడౌన్ కు చేరేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని స్టేజి–ఎ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు అదనపు వాహనాలను సమకూర్చాలని సూచించారు. ఇతర జిల్లాల నుంచి మేడ్చల్ జిల్లాకు సరఫరా అయ్యే బియ్యం విషయంలో చర్యలు




తీసుకునేందుకు డిప్యూటీ తహసీల్దారులకు అదనపు బాధ్యతలను అప్పగించారు. బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుగుణ బాయికి సూచించారు. అధికారులందరూ సమిష్టిగా పనిచేసే సన్నబియ్యం సక్రమంగా పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పార్టీల మధ్య సమన్వయ లోపం

## - కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి శాపం

## - పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి చెక్కులను తక్షణమే పంపిణీ చేయాలి

**కీసర, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :పార్టీల మధ్య సమన్వయ లోకం కారణంగా పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి చెక్కులను తక్షణమే పంపిణీ చేయాలని కోరుతూ నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కీసర రాజస్వ మండలాధికారి వెంకట ఉపేందర్ రెడ్డి కి సమర్పించిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో 80 చెక్కులతో పాటు కీసర రెవిన్యూ డివిజన్ పరిధిలో సుమారు రెండు వేల చెక్కులు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉండడం వల్ల రెండు పార్టీల మధ్య సమన్వయ లోపం కారణంగా దేవుని యొక్క సమయంలో చెప్పుల పంపిణీ కావడం లేదన్నారు. దీంతో



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని వివరించారు. ఈ విషయంలో త్వరగా స్పందించి పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంపై ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి స్పందిస్తూ చెక్కుల పంపిణీ విషయంలో తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చంద్రారెడ్డి తెలిపారు. సంబంధిత తహసిల్దారులకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం లక్ష్మీ, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి ఉత్సవాలను సమన్వయంతో జరుపుకోవాలి

## - బాలానగర్ డిసిపి సురేష్ కుమార్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :శ్రీరామనవమి ఉత్సవాలను సమన్వయంతో జరుపుకోవాలని బాలానగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సురేష్ కుమార్(ఐపీఎస్) అన్నారు. శుక్రవారం ఆయన బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో శ్రీరామనవమి ఉత్సాహ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శ్రీరామనవమి పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రధానంగా పరిమితికి మించిన మైకు శబ్దాలు ఉండకూడదని సూచించారు. పండుగ రోజున ఆలయాల వద్దకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. భక్తులు తోపులాటలకు గురికాకుండా క్యూ పద్ధతిని పాటించేలాగా శ్రీరామనవమి ఉత్సవ కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, బాచుపల్లి సీఐ జే ఉపేందర్, బాచుపల్లి డిఐ యాదయ్య. బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాలయాల పండుగ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో జై బాపు.. జై భీమ్.. జై జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు శుక్రవారం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాదయాత్రలో డివిజన్, మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఒక బస్తీ నుండి మరొక బస్తీకి మహాత్మ గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలతో పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ వారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆహ్వానించడం చాలా బాధాకరం అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 సంవత్సరం పాటు జిల్లా, డివిజన్, మండల,




గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, కృష్ణ గౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ , స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్ధన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయాలి : కేసీఆర్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04 తెలంగాణ దిశ** :బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ అధినేత కేసీఆర్ సూచించారు. శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్ అధ్యక్షతన హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రావు, వాణి దేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మరావు గౌడ్, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి, ముఠా జయసింహా, మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, మాజీ చైర్మన్ గజ్జెల నగేష్, కుమారి నివేదిత సాయన్న, పంజుగుల శ్రీశైల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం రామంతాపూర్ ఇందిరానగర్ లో రూ. 85 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లో శ్రీ సీత రాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక హెూమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతా రాముల వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ నవీన్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు మోర అశోక్, గోపాల్ రెడ్డి, మోర జితయ్య, బోట్ల పెంటయ్య, నకీర్తి రమేష్, చెల్కల శ్యామ్ రావు, చెవిటి మురళి, గుడిసె ఈశ్వర్ ముదిరాజ్



తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ..!

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హైకమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కుఆయన నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ భారత దేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్‌పూర్‌లో దివంగత ఖీూా చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు..!

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లిరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లి రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస ఆూఖ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి ూఖ చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది. తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఖీ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఖీ లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్ధానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఖీ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లిరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె అవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టీ ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్ట్జ అక్రమంగా



తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈఎఖీ నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును ం4గా చేర్చారు. పోదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్ట్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

## ఐఎన్ టిఎస్ఓ లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు

**వరంగల్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ** :ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్ టిఎస్ఓ) జాతీయస్థాయి పరీక్షలో వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హనుమకొండ సిబిఎస్ఇ లోని శ్రీ చైతన్య పాఠశాల నిర్వహించిన పోటీలో 111మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఒక విద్యార్థికి గ్రాండ్ ప్రైజ్ గా లాప్ టాప్ (లెనోవో), బంగారు పతాకం, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించాడు. 110 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లను సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీ మాట్లాడుతూ జాతీయస్థాయిలో విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు.





భవిష్యత్తులో ఇలాంటి లక్ష్యాలను మరెన్నో సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, డీన్ శ్రీరామ్ ప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ షాహిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో ఆకతాయిల వేధింపుల నియంత్రణ

నేరేడ్ మెట్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ :ఆకతాయిల వేధింపుల నియంత్రణకుసాంకేతిక పరిజ్ఞానంతో షీ టీమ్స్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. శనివారం నేరేడ్ మెట్ లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో షీ టీమ్స్ సిబ్బందికి ఎలక్ట్రానిక్ పరికరాలు (ల్యాప్ టాప్ లు, పెన్ కెమెరాలు, ప్రొజెక్టర్స్, ప్రింటర్స్, సెల్ ఫోన్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళా రక్షణ కోసం షీ టీమ్స్ నూతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మరింత వేగవంతంగా పనిచేయాలని సూచించారు. మహిళా భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఈ నూతన సాంకేతిక పరికరాలతో మరింత సమర్థవంతంగా పని చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఉమెన్స్ సేఫ్టీవింగ్ ఉషా




విశ్వనాథ్, ఇన్ స్పెక్టర్ ముని, ఇన్ స్పెక్టర్ అంజయ్య, అడ్మిన్ ఎస్ ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో లక్ష గాంధీజీ ప్రతిమల ప్రదర్శన.., స్వదేశీ మేళా

### - బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘనంగా సన్మానం



హైదరాబాద్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ :గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వారి అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించి గాంధీ సూక్తులు అనే పుస్తకాన్ని అందించి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి గాంధీ సంస్థలు



చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి మనం నష్టపోతున్న పర్యావరణం, స్వదేశీ విజ్ఞానం గురించి అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అతి త్వరలో హైదరాబాద్ లో లక్ష గాంధీజీ ప్రతిమలను ప్రదర్శించి స్వదేశీ మేళాను నిర్వహించబోతున్నట్లు మంత్రికి వివరించారు. దానికి స్పందించి మంత్రి తమ యొక్క సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి గాంధీ విజ్ఞాన కేంద్రాల కమిటీ కన్వీనర్ గాంధారి ప్రభాకర్ రాష్ట్ర కార్యదర్శి అనల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి, విశాఖలపై ఫోకస్

విజయవాడ: కూటమి సర్కార్ అమరావతితో పాటు విశాఖ అభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టిందా.. విశాఖను ఆర్థిక రాజధానిగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందా.. అమరావతి, విశాఖను కూటమి సర్కార్ రెండు కళ్లుగా భావిస్తుందా. ఈ రెండు నగరాల అభివృద్ధిని బ్యాలెన్సింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందా.. అమరావతి, వైజాగ్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏం చేయబోతోంది. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల మంత్రం జపించినా కూటమికే జై కట్టారు ప్రజలు. వైసీపీ గెలిస్తే.. విశాఖ రాజధాని అవుతుందని తెలిసినా.. ఆ ప్రాంత ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఐతే విశాఖ ప్రజలు ఎక్కడ నిరుత్సాహ పడిపోకుండా కూటమి సర్కార్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందట.కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చిన డే వన్ నుంచి అమరావతి నిర్మాణపనుల విషయంలో యాక్షన్ ప్లాన్‌ని రెడీ చేసుకొని ముందుకు వెళ్తోంది. అదే సమయంలో రాయలసీమ ఉత్తరాంధ్రాకు కూడా సమన్యాయం చేసేలా ప్రణాళికలను రూపొందించిందట కూటమి సర్కార్. అమరావతితో పాటు విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గానూ పారిశ్రామిక కేంద్రంగానూ తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటోంది. అలా విశాఖపట్నం వాసుల కలలను నెరవేర్చే పనిలో సక్సెస్ అవుతోందని లోకల్ టాక్.విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్.. ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చుతామని ప్రకటించారు. విశాఖలో రానున్న ఐదేళ్లలో ఏకంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నగరంగా, ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చి దిద్దుతామన్నారు. విశాఖ ఏపీకే గొప్ప నగరంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారువిశాఖ గురించి గొప్పగా చెప్పడమే కాకుండా విశాఖకుకూటమి ప్రభుత్వం ఏమి చేసింది ఏమి చేయబోతోంది క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. ఇలా విశాఖ రాజసం కానీ రాజధాని హోదా కానీ ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లేలా కనిపిస్తోందని లోకల్ పీపుల్స్ చర్చించుకుంటున్నారట.మంత్రి లోకేశ్ మొత్తం విశాఖ అభివృద్ధిపై ఫోకస్ పెడితే..సీఎం చంద్రబాబు అమరావతి గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఏ సభకు వెళ్లినా. ఏ కార్యక్రమానికి వెళ్లినా? అమరావతి అద్భుతంగా తీర్చుదిద్దుతామని చంద్రబాబు ప్రస్తావిస్తారు.

## జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు..!

విశాఖపట్టణం: జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కల్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా?
అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు.

# అందని మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రాలు



అనంతపురం: మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రం పొందేందుకు అనంతపురం సర్వజన వైద్యశాలకు వస్తున్న రోగులు అష్టకష్టాలు పడుతున్నారు. నడవలేనివారు, రోగులను వారి బంధువులు, సహాయకులు.. పలు వాహనాల్లో తీసుకువస్తున్నారు. వారు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. వైద్యులు రెండు గంటలే అందుబాటులో ఉండటంతో సూదర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు అవస్థలు పడుతూ వెనుదిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా కింద నెలకు రూ.15 వేలు పింఛను పొందాలంటే ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెడికల్ బోర్డు ధ్రువీకరణ తీసుకోవాల్సి ఉంటుంది. రోగి ఆరోగ్య సమస్యలను బట్టి ఆర్థో, న్యూరోసర్జరీ, న్యూరాలజి తదితర విభాగాల్లో పనిచేసే ముగ్గురు వైద్యులతో పాటు సూపరింటెండెంట్ సంతకాలు చేయాల్సి ఉంది. ప్రతి మంగళవారం, బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జారీ చేస్తామని సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఉదయం 9 గంటలకే వచ్చి ఆసుపత్రి ఆవరణలోని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆరోగ్య సమస్యలున్న వారు వస్తున్నారు. ఈమేరకు మంగళవారం 300 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా 130 మందిని వైద్యులు పరీక్షించి ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. మిగిలిన వారందరూ వెళ్లిపోయి శుక్రవారం రావాలని సెక్యూరిటీ సిబ్బంది ప్రకటించటంతో రోగుల సహాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మా కూతురు రెడ్డిరాణికి పుట్టుకతోనే బుద్ధిమాంద్యం ఉ ంది. రూ. 5వేలు వెచ్చించి.. కారును అద్దెకు తీసుకుని సర్వజన వైద్యశాలకు వచ్చాం. ఉదయం 9 గంటలకే వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. నాలుగు గంటల కల్లా వైద్యులు సమయం అయిపోయిందని వెళ్లిపోయారు. దూరప్రాంతం నుంచి వచ్చాం అని వేడుకున్నా ఎవరూ కనికరించలేదు. ఆమెను కారులో నుంచి తీసుకురావడానికి నేను, నాభార్య నానా అగచాట్లు పడ్డాం. శుక్రవారం రమ్మన్నారు. ఆ రోజైనా ఇస్తారో.. తిప్పిపంపుతారో అర్థం కావటం లేదు. నాకు రెండు కాళ్లు పనిచేయవు. బ్రెయిన్ ట్యూమర్ ఉంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి ఉన్నాం.

గోరంట్ల నుంచి అనంతపురం వచ్చి వెళ్లేందుకు ఐదు గంటలపైగా ప్రయాణం చేయాలి. వాహనం అద్దెకు రూ.6వేలు ఇవ్వాలి. ఉదయం నుంచి వైద్యులను అందుబాటులో ఉంచితే అవస్థలు తప్పుతాయి.

రోగులకు ఇబ్బందులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. కొంతమంది రోగులకు ఇద్దరు వైద్యులు సంతకాలు పెట్టారని అలాంటి వారిని గుర్తించి.. మరో వైద్యుడితో సంతకం చేయించి అందజేస్తామన్నారు. రోగిని తీసుకురావాల్సిన అవసరం లేదని సహాయకుడు వస్తే అందజేస్తామన్నారు.

# పుష్కలంగా నిధులు-పల్లె ప్రగతి చకచకా



పుట్టపర్తి :పుట్టపర్తి మండలం పెడపల్లి ఎస్టీ కాలనీలో రూ. 5లక్షలతో నిర్మించిన సీసీ రహదారి కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. మౌలిక వసతుల కల్పనకు పల్లె పండుగ పేరుతో ఉపాధి హామీ నిధులు పెద్దఎత్తున వెచ్చిస్తోంది. గ్రామసభల్లో అవసరమున్న పనులను గుర్తించి వాటికి యుద్ధప్రాతిపదికన ఆమోదముద్ర వేసింది. ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో అభివృద్ధి పనులకు ఇది వరకే శంకుస్థాపనలు చేశారు. ఫలితంగా పల్లెల్లో ప్రగతి సందడి నెలకొంది. కోట్ల రూపాయల పనులు చకచకా జరుగుతున్నాయి. గ్రామాల్లోని వీధులు చాలా వరకు సీసీ రోడ్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. సంక్రాంతిలోగా పూర్తి చేసే దిశగా పనులు శరవేగంగా సాగుతున్నాయి.

శ్రీసత్యసాయి జిల్లాలోని 467 పంచాయతీల్లో రూ.119.03 కోట్లతో 1,748 పనులు జరుగుతున్నాయి. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి పరిశీలిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉపాధి హామీ పథకం పనుల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ఎక్కడైనా నిధులు దుర్వినియోగం చేస్తే బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. పల్లె పండుగ ద్వారా ఉపాధి నిధులతో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సూచించారు. నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తాం. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేస్తాం.

# సాగునీటి సమస్యకు పరిష్కారం

సోమందేపల్లి :సోమందేపల్లి ఆయకట్టు రైతుల క'న్నీటి' సమస్య మంత్రి సవిత చొరవతో పరిష్కారం కానుంది. పదేళ్ల తర్వాత త్వరలోనే చెరువు నీరు తమ పొలాలకు చేరుతుండటంతో అక్కడి రైతన్నల్లో సంతోషం వెల్లువిరుస్తోంది. స్థానిక గ్రామ చెరువు నీరు ఆయకట్టు పొలాలకు చేరడానికి హంద్రీనీవా కాలువ తీవ్ర అడ్డంకిగా మారడంతో పదేళ్లుగా రైతులు పంటల సాగుకు అనేక కష్టాలు పడ్డారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి ఎస్.సవిత ఇటీవల స్వయంగా అక్కడి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని హంద్రీనీవా సుజల స్రవంతి ఈఈ శ్రీనివాసులును మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం కాలువపై నీటి పైపులు ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొత్తం ఆరుచోట్ల చెరువు నీరు మరువల ద్వారా కాలువ అవతల ఉన్న 300 ఎకరాలకు నీటి సరఫరా కోసం పైపుల ఏర్పాటును ఆశాఖ డీఈలు రామసుబ్బయ్య, విజయ భాస్కర్, ఏఈఈలు వంశీకృష్ణ, చౌడప్ప, బాషా తదితరులు పైపులు వేయిస్తున్నారు. తెదేపా హిందూపురం పార్లమెంటు నియోజక వర్గం కార్యదర్శి చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు సూరి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. శ్రమదానం చేస్తున్న పలువురు రైతులతో కలిసి ఈపనుల ప్రగతిని మంత్రి దృష్టికి ఎప్పటికప్పుడు తీసికెళ్తున్నారు. ఆరుచోట్ల 30 నీటి పైపులను పొక్లెయిన్, క్రేన్ ద్వారా కాలువపై ఏర్పాటు చేయిస్తున్నారు. మంత్రి చర్యలతో తమ పొలాల నీటి సమస్య పరిష్కారం కావడంతో అన్నదాతలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.



తమ పొలాలకు చెరువు నీటి సరఫరాకు చర్యలు

చేపట్టాలని గత వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్లుగా బాధిత రైతులంతా ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకొన్నా..ఎలాంటి స్పందన, ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో కాలువ అవతల ఉన్న 300 ఎకరాల రైతుల పొలాల్లో అధికభాగం బీళ్లుగా వదిలేశాం. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంత్రిగా సవిత తమ పొలాల దుస్థితిని స్వయంగా పరిశీలించి, నీటి సరఫరా పనుల ను చురుగ్గా చేపడుతున్నారు. పదేళ్ల కన్నీటి కష్టాలు తొలగిపోయి..తమ పొలాలు సాగులోకి వస్తున్నాయి. మంత్రి ఆదేశంతో చెరువు నీటిని ఆరు చోట్ల పైపులు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే రైతుల పొలాలకు నీటిని సరఫరా చేసి, సమస్యను పరిష్కరించనున్నాం.

## జాతీయ రహదారి.. పనులు సాగవేమీ?


# వాహనదారులకు తప్పని తిప్పలు



గుంతకల్లు :అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యంతో గుత్తి-అంకోలా జాతీయ రహదారి నిర్మాణం పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. పనులు సాగకపోవడంతో ప్రజలు, వాహన చోద%రి%కులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయన స్థానంలో అతని కుమారుడితో పనులు చేయించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తి మండలంలోని రజాపురం, శ్రీపురం, గుత్తి గేట్స కాలేజీ, డొనేకల్లు వద్ద వంతెనల నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేశారు. పనులు పడకేయండంతో ప్రజలు నరకాన్ని చూస్తున్నారు. 2016లో గుత్తి నుంచి కర్ణాటక సరిహద్దు అయిన డొనేకల్లు వరకు నాలుగు వరుసలతో సిమెంట్‌రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. జాతీయ రహదారుల విభాగం ఇంజినీర్లు పనులను పర్యవేక్షిస్తున్నారు. పనులు సుమారు రెండేళ్ల నుంచి నిలిచిపోయాయి. గుత్తి-అంకోలా జాతీయ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులను సమకూర్చింది. ఆ పనులు వేగంగా జరగడం లేదు. నిత్యం ఉ న్నతాధికారులు, ప్రజాప్రతినిదులు ఈమార్గం గుండా వెళుతుంటారు. అయినా పనుల పూర్తికి ఎవరూ తగిన శ్రద్ధ చూపడంలేదు. రూ.540 కోట్లతో పనులు చేపట్టిన హైవే అధికారులు సకాలంలో పూర్తి చేయించలేక పోతున్నారు. గత ఏడాది జూన్ నాటికే గుత్తేదారు సంస్థతో అగ్రిమెంట్ పూర్తయింది. తరువాత అగ్రిమెంట్‌ను తీసుకునేందుకు గుత్తేదారు సంస్థ ముందుకు రాలేకపోతోంది. పనులు చేయించే గుత్తేదారు ఇటీవల మృతి చెందారు.ఆయన స్థానంలో అతని కుమారుడితో పనులు చేయించే ందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తిమండలంలోని రజా పురం,శ్రీ పురం, గుత్తి గేట్స కాలేజీ, డొనేకల్లు వద్ద వంతెనల నిర్మాణా లను అసం పూర్తిగా వదిలేశారు. పనులు పడకేయండంతో ప్రజలు నరకాన్ని చూస్తు న్నారు. గుత్తి-అంకోలా రోడ్డుగుండా రోజూ 20వేల వాహనాలు తిరుగుతు ంటాయి. పాతరోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైంది. తరచూ ప్ర మాదాలు జరుగుతున్నాయి. వాహనాలు వచ్చి వెళ్లేటప్పుడు దుమ్ము రేగ ుతోంది.రోడ్డు గుత్తి నుంచి గుంతకల్లు మీదుగా ఉరవకొండ నియోజక వర్గంలో నుంచి బళ్లారి రోడ్డు వరకు సిమెంట్‌రోడ్డును నిర్మించాల్సి ఉ ంది.ఆ పనులు 2016 నుంచి నత్తనడకన సాగుతూవ చ్చాయి. గుత్తి నుంచి గుంతకల్లుకు వెళ్లాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా రు.అసంపూర్తిగా ఉన్న వంతెనల వద్దపాతరోడ్డు శిథిలమైంది. వాటి వద్ద దుమ్ముధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు.తిరిగి పనులు మొదలు పెడతాం గుత్తి-అంకోలా రోడ్డు పనులు తిరిగి మొదలుపెడతాం. గుత్తేదారు సంస్థకు ఇప్పటికే నోటీసు ఇచ్చాం. గుత్తేదారుడు మరణించడంతో ఆయన కుమారుడితో పనులు చేయించేందుకు నోటీసు ఇచ్చాం. పనులకు సంబం ధించిఆయనతో అగ్రిమెంట్ తీసుకుని పనులు చేయిస్తాం. వంతెనల నిర్మాణా లు పూర్తికావాల్సి ఉంది. పాతహైవేలో మరమ్మతులు చేయిస్తున్నాం.

# రహదారులపై అడ్డుగోడలను తొలగించిన హైడ్రా

## ఫైనాన్స్ కార్పొరేషన్ భూమికి మార్గం సుగమం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04, తెలంగాణ దిశ :** కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామంలో రహదారులకు ఆటంకంగా నిర్మించిన ప్రహరీలను శుక్రవారం హైడ్రా తొలగించింది. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ తెలంగాణ డివిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ మేరకు హైడ్రా చర్యలు తీసుకుంది. ఓ పారిశ్రామిక యూనిట్ పెట్టడానికి ఎపిఎస్ఎఫ్ సి వద్ద తనకున్న 1.26 ఎకరాల భూమిని చూపించి వర్ల రాజేశ్వర రావు అనే వ్యక్తి 2010 లోన్ తీసుకున్నారు. ఆ లోన్ చెల్లించకపోవడంతో భూమి స్వాధీనానికి వెళ్లిన ఫైనాన్స్ కార్పొరేషన్ కు ఆటంకాలు ఎదురయ్యాయి. గతంలో ఆ భూమికి చూపించిన మార్గాలను మూసి వేయడంతో ఆ సంస్థ హైడ్రాను ఆశ్రయించింది. దారులకు అడ్డగా నిర్మించిన ప్రహరీని హైడ్రా కూల్చివేయడంతో మార్గం లభించింది. దీంతో ఆ పరిసర



నివాసితులు, పరిశ్రమల యూనిట్లవారికి దారి దొరికింది.

# భూ రీసర్వేలో ప్రచార పిచ్చికి పరాకాష్ఠ

హిందూపుం,:భూ రీసర్వే ప్రాజెక్టులో గత వైకాపా ప్రభుత్వం యథేచ్ఛగా సాగించిన ప్రచార పిచ్చి బాగోతంపై రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. తాతముత్తాతల నుంచి సంక్రమించిన భూమి, కష్టార్జితంతో కొనుగోలు చేసిన భూమి హక్కు పత్రాలపై(పట్టాపాసు పుస్తకం) వైకాపా రంగులు, వైఎస్ఆర్, జగన్ బొమ్మలు వేయడంపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఈ తరహా ప్రచారాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3లక్షల భూ హక్కు పత్రాలపై చేసుకోవడం విశేషం. ఇది చాలదంటూ.. భూ సరిహద్దులో (గట్టు) నాటిన రాళ్లపై సైతం 'వైఎస్ఆర్-జగనన్న భూ రక్ష-2020' అంటూ పేర్లు రాయించిన వ్యవహారం తీవ్ర విమర్శల పాలైంది. రెండు జిల్లాల్లో 3.96లక్షల రాళ్లపై పేర్లు వేసుకున్నారు. రాష్ట్రంలో తెదేపా కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే.. భూ రీసర్వే ప్రక్రియను తాత్కాలికంగా ఆపేసిన సంగతి తెలిసిందే. పనిలో పనిగా.. భూహక్కు పత్రాల స్థానంలో పాత పద్ధతిలోనే రాజముద్రతో పట్టాపాసు పుస్తకాలను అందివ్వాలని సంకల్పించారు. ఇదే క్రమంలోనే సరిహద్దు రాళ్లపై ఉన్న పేర్లను తుడిపేసేందుకు ప్రభుత్వ స్థాయిలో తీవ్ర కసరత్తు సాగుతోంది.

# కరవు తీరాలి.. ప్రగతి పట్టాలెక్కాలి


పుట్టపర్తి,: శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధిని గత వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. ఐదేళ్లలో సమస్యలను పట్టించుకోలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించింది. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాలో నేటికీ పాలన పరమైన పక్కా భవనాలు లేవు. రాష్ట్రంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వంపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. జిల్లాకు తొలిసారి వస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈప్రాంతాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని అందరూ ఆశిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక రైతులు, కూలీలు వలసలు వెళ్తున్నారు. వాటి నివారణకు హంద్రీనీవా ద్వారా చెరువులు నింపడం, ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం, పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి చూపాల్సిన ఆవశ్యకత ఉంది. జిల్లాలోని అన్ని మండలాలను కరవుగా ప్రకటించాలి. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి మూడేళ్లవుతున్నా ఎక్కడా పక్కా భవనాల ఏర్పాటుకు భూ సేకరణ చేసిన దాఖలాలు లేవు. గత పాలకులు, అధికారులు హామీలు గుప్పించారే తప్ప, ఆచరణ కార్యరూపం దాల్చలేదు. సత్యసాయి ట్రస్టు సహకారంతో 80 శాతం వరకు సంబంధించిన భవనాల్లో పాలన సాగిస్తున్నారు. ప్రధాన కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూ సేకరణ చేసి పక్కా భవనాల నిర్మాణాలు చేపట్టాలి. జిల్లాలో అన్నదాతలను ప్రకృతి విపత్తులు వెంటాడుతున్నాయి. ఒకసారి అతివృష్టి, మరోసారి అనావృష్టితో రైతులు దిగుబడులను కోల్పోతున్నారు. నష్టాలు మూటకట్టుకుని అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉ న్నా.. సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. గతంలో 5 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం కాగా 1.50 లక్షల ఎకరాలకు పడిపోయింది.




జిల్లాలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఐదేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో ఎక్కడికక్కడ గుంతలు పడ్డాయి. ఏటా వందలాది మంది ప్రమాదాలకు గురవుతున్నాయి. 2021-22 కురిసిన వర్షాలకు వంతెనలు కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మరమ్మతులు శూన్యం. జిల్లాకు హంద్రీనీవా జీవనాడి. ఈ పథకాన్ని వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. చిన్నపాటి పనులు పూర్తి చేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. అందుకు నిధుల కొరత వేధిస్తోంది. కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని రైతులు వేడుకొంటున్నారు. బిందు, సూక్ష్మ పరికరాలు అందించాలని కోరుతున్నారు. పెనుకొండలో వైద్య కళాశాలకు శంకుస్థాపన చేసి మూడేళ్లవున్నా పురోగతి లేదు. జిల్లాలో ఎక్కడా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లేదు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# యువత నైపుణ్యం వెలికితీత...

సూళ్లూరుపేట: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు.. వారిలోని నైపుణ్యాలను తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇంటింటా గణన చేపడుతోంది. జిల్లాలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో సచివాలయ సిబ్బంది ఎన్యుమరేటర్లుగా భాగస్వామ్యం కానున్నారు. దీనిపై ముందస్తుగా సచివాలయ సిబ్బందికి పురపాలిక, మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే శిక్షణ పూర్తయింది. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నైపుణ్య గణన చేపట్టాల్సి ఉంది. ఇందులో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారి వివరాలను తెలుసుకుని, యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. గణనలో భాగంగా కుటుంబీకుల విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు, తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు. గణనలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి, తదితర వివరాలను నమోదు చేస్తారు. గణన ఎన్యుమరేటర్‌తోపాటు ప్రతి పౌరుడు సైతం ప్లేస్టోర్‌కు వెళ్లి, నైపుణ్య యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అందులో వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఆధార్ నంబరు ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు 15 నుంచి 59 ఏళ్లలోపు వారి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా వారివారి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశం కల్పించనున్నా రు. గణన పూర్తయిన తర్వాత యువత 'నైపుణ్యం' పోర్టల్‌లోకి వెళ్లి వారి సబ్జెక్టును ఎంపిక చేసుకోవాలి. గణనలో భాగంగా కుటుంబీకుల విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు, తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు.



గణనలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి, తదితర వివరాలను నమోదు చేస్తారుఅక్కడ కనిపించే ప్రశ్నలకు సమాధా నాలు ఇవ్వాలి. బాగుంది.. బాగాలేదు.. ఫర్వాలేదు.. అధ్వానం.. అని ర్యాంకింగ్ వస్తుంది. దీని ఆధారంగా సంబంధిత వ్యక్తి నైపుణ్యాలు ఏ మేరకు ఉన్నాయో ఎవరైనా తెలుసుకునే అవకాశం ఉంది.

ఆ మేరకు వారికి ఇంకా ఏమైనా నైపుణ్య శిక్షణ ఇప్పించాల్సి ఉందా.. లేదా.. తెలుసుకుని, ఆ దిశగా చర్యలు చేపడతారు. నైపుణ్య గణన సందర్భంగా ఒక వ్యక్తి వివరాలను ఎన్యుమరేటర్లు యాప్‌లో నమోదు చేసి, అప్‌లోడ్ చేసేందుకు 15 నుంచి 20 నిమిషాల వరకు సమయం పడుతోంది. దీంతో ఎన్యుమరేటర్ రోజుకు 15 మంది వివరాలను సేకరించే వీలుంది. నైపుణ్య గణన పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఖాతా ఉంటుంది. దీని ఆధారంగా వారి నైపుణ్యం, విద్యార్హతలు తదితర సమాచారాన్ని పరిశ్రమల వారికి అందజేస్తారు. వారు అవసరమైన వారిని ఎంపిక చేసుకుని ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.

# ఉక్కు'ను ఏర్పాటు చేసేంత వరకూ పోరాడుతాం: సిపిఎం



ప్రొద్దుటూరు కరువు సీమ రాయలసీమకు వెలుగు నింపాల్సిన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రశ్నించారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సిపిఎం పట్టణ 3వ మహాసభ ముంతాజ్‌బేగం, పక్కీరయ్య అధ్యక్షతన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా వెనుబడిన రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడప జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో భారీ సమగ్ర ఉక్కు పరిశ్రమను నిర్మించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఒక లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. రాయలసీమలోని కరువులు వలసలు నివారించాలని పార్లమెంట్ రాష్ట్రపతి ఆమోదంతో చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పొందుపరచినప్పటికీ అమలు చేయకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాటివేస్తూ మాయమాటలు చెబుతూ వస్తున్నాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు గతంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి ఎంపీ సీట్లపై ఆదారపడి ఉందని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. కడప-బెంగుళూరు రైల్వేలైన్ 20ఏళ్లుగా 20 కి.మీలు మాత్రమే పూర్తి చేశారని మిగతా రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని తెలుగుగంగ, గాలేరు-నగిరి, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్ల పంట కాలువలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కడప జిల్లాలో కరువు మండలాలు ప్రభుత్వం ప్రకటించకపోవడం వ్యవసాయాధికారుల నిర్లక్ష్యమే కారణంగా భావించాలన్నారు. మహాసభల ప్రారంభానికి ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ నాయకులు పక్కీరయ్య జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, ప్రొద్దుటూరు పట్టణ కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రజాసమస్యలే అజెండాగ భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అనేక తీర్మానాలు మహాసభల్లో స్థానిక నాయకత్వం ప్రవేశపెట్టి మహాసభ ఆమోదించింది.

# స్థలం సమకూరితే..వ్యర్థాల సమస్యకు చెక్




అమలాపురం : 'రాష్ట్ర వ్యాప్తంగా ఏ పట్టణంలో చూసినా చెత్త కొండలా దర్శనమిస్తోంది. దానిని శుభ్రం చేయడానికి సుమారు రెండేళ్లు పడుతుందని ఉన్నతాధికారులు, మంత్రులు, చెబుతున్నారు. సుమారు రూ.వెయ్యి కోట్లు ఖర్చవుతుందంటున్నారు. ఎంత వ్యయమైనా ఏడాదిలోగా పురపాలికల్లోని చెత్తను తొలగించాలని ఆదేశాలు ఇచ్చాం..' అని గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ప్రజల నుంచి చెత్త పన్ను ముక్కు పిండి మరీ వసూలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. తడిచెత్త, పొడిచెత్త సేకరించలేక పోయారు. పట్టణాల ద్వారా వెళ్తున్న మురుగు కాలువలు సైతం వ్యర్థాలతో నిండిపోయాయి. పట్టణం పరిధిలో చెత్త నిల్వ చేస్తున్న డంపింగ్ యార్డులోని చెత్త నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా యార్డును ఖాళీ చేసేందుకు రెండేళ్ల క్రితంఓప్రైవేటు సంస్థకు అప్పగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంఘం నుంచి నిధులు కేటాయించారు. ఈప్రాజెక్టు విలువ రూ.2 కోట్లు. 75 శాతం బిల్లులు చెల్లించారు. కొంత చెత్తను వేరే చేసినా, ఇప్పటి వరకు డంపింగ్ యార్డు నుంచి తరలించలేదు.

అమలాపురం డంపింగ్ యార్డులో వేరుచేసిన వ్యర్థాలను తరలించేందుకు గుత్తేదారు సంస్థలకు కొన్ని నెలల పాటు సమయం పొడిగించారు. రోజూ సేకరించే చెత్త వేసేందుకు యార్డు పక్కన రైతులు స్థలం ఇచ్చేందుకు 2018లో అంగీకారం తెలిపారు. సంప్రదింపులు జరుపుతున్నాం. వారు భూమిలిస్తే సమస్య కొలిక్కి వస్తుంది.

## చిరుద్యోగులపై రాజకీయ కక్షలు తగవు


మార్కాపురం :చిరుద్యోగులపై రాజకీక కక్షలు తగవని, విధుల నుంచి తొలగించిన 21 మంది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు గత 22 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. రిలే దీక్షలను సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. 20 ఏళ్లకుపైగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను రాజకీయకక్ష సాధింపుతో విధుల నుండి నిలిపివేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కె.సుబ్బరాయుడు కార్మికులు గొట్టం హరికృష్ణ, షేక్ షబ్బీర్, పాల్వాది శీను, కనకయ్య, అబ్దుల్ హసిద్, హుస్సేన్, తప్పెట్ల శేషులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో మూలకు చేరిన వెంటిలేటర్లు



రాజమహేంద్రవరం వైద్యం: ఎంసీయూలో ఒకటి.. క్యాజువాలిటీలో మూడు..ఇదీ జీజీహెచ్‌గా మారి రెండేళ్లయిన రాజమహేంద్రవరం ఆసుపత్రిలో వెంటిలేటర్ల పరిస్థితి. పదుల సంఖ్యలో వెంటిలేటర్లు మరమ్మతులకు గురై మూలకు చేరినా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో అత్యవసర చికిత్సకు వచ్చేవారికి చిక్కులు తప్పడం లేదు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిత్యం పది మంది వరకు రోగులు అత్యవసర పరిస్థితుల్లో వస్తుంటారు. అందులో కొందరికి వెంటిలేటర్ అవసరం ఉంటుంది. తీవ్ర అస్వస్థతకు గురై అత్యవసర పరిస్థితుల్లో వెంటిలేటర్‌పై ఆసుపత్రికి వచ్చేవారికి పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదు. అలాంటి కేసులను కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా వెంటిలేటర్‌పై వైద్యమంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. పేద, మధ్యతరగతి ప్రజలకు జీజీహెచ్‌లో వెంటిలేటర్‌పై అందించే వైద్యం ఓ వరంలాంటిది. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందక.. ప్రైవేటుకు వెళ్లలేక రోగులు నరకయాతన పడుతున్నారు. జీజీహెచ్‌లో వందకు పైగా వెంటిలేటర్లున్నాయి. ప్రస్తుతం హైబ్రిడ్ ఐసీయూ, ఎంఐసీయూ, క్యాజువాలిటీ కలిపి పదిలోపే పనిచేసేవి ఉన్నాయి. పనిచేయని వాటిని అలానే వదిలేశారు. హైబ్రిడ్ ఐసీయూ వద్ద గదిలో పదుల సంఖ్యలో వెంటిలేటర్లు అలాగే వదిలేశారు. తుప్పుపట్టి ఉన్నాయి. ఎన్ని మరమ్మతులకు గురయ్యాయో.. ఎన్ని పనిచేసేవి ఉన్నాయో తెలియని పరిస్థితి. క్యాజువాలిటీలో వెంటిలేటర్ కేసులు మూడుకంటే ఎక్కువ వస్తే ఇక అంతే సంగతులు. పాత కేసులను ఐసీయూలోకి మార్చి కొత్త కేసుకు వెంటిలేటర్ పెట్టాలి. ఐసీయూలోనూ కొన్నే పనిచేస్తున్నాయి. పనిచేయని వాటికి మరమ్మతులు చేసేందుకు తగిన సిబ్బంది ఉన్నా వాటిని అందుబాటులోకి తెచ్చి ఎందుకు వినియోగించడం లేదో అర్థంకాని పరిస్థితి. జీజీహెచ్‌కు ఒక బయో మెడికల్ ఇంజినీరు, నలుగురు టెక్నీషియన్లు ఉన్నారు. వందకు పైగా ఉన్నవాటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తే రోగులకు మేలు చేకూరుతుంది. సమస్యను ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆక్సిజన్ ఎక్కువ ఫ్లో అవసరమైనవారికి మాత్రమే ఉపయోగపడతాయని.. సాధారణంగా వెంటిలేటర్ కేసులకు ఇవి పూర్తిస్థాయిలో పనిచేయవని చెప్పారు.

# చేపలరేవు అన్నారు.. చేతులెత్తేశారు



కాకినాడ: వైకాపా ప్రభుత్వం మత్స్యకార ఓటు బ్యాంకు కోసం చేపల రేవును ఎరగా చూపి ఆశల వల విసిరింది. ఇదిగో.. అదిగో.. అంటూ అయి దేళ్లూ గడిపేసింది.. ఎన్నికల ముందు వరకు ఊరించి పూర్తిచేయలేక చేతులెత్తేసింది. అవసరమైన భూమి పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం, నిధులూ విదల్చకపోవడంతో పడకేసింది. ప్రాజెక్టు పూర్తవుతుందని, జీవన చిత్రం మారుతుందని ఎదురుచూసిన వేలాది మత్స్యకార కుటుంబాలకు నిరాశే మిగిలింది. దీంతో ఈ ప్రాజెక్టు పూర్తిచేసి భరోసా ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం భుజాన వేసుకుంది. ఎక్కడ: ఉప్పాడ కొత్తపల్లి మండలంలోని అమీనాబాద్ తీరంలో చేపల రేవు నిర్మాణ పనులకు 2020 నవంబర్‌లో మత్స్యకార దినోత్సవ్య రోజున అప్పటి సీఎం జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. ఏమైంది?: ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు పర్యవేక్షణలో మొదలైన ఈ పనులు 2023 మార్చి నాటికి పూర్తిచేయాలి. కానీ సాధ్యం కాలేదు. జెట్టీ, ఫిష్ హ్యాండ్లింగ్, వేలం ప్రాంగణం, ట్యూనా ఫిష్ హ్యాండ్లింగ్, ప్యాకింగ్, చేపలు ఎండబెట్టే యార్డు, మత్స్యకారుల శిక్షణ కేంద్రం, వలలు అల్లే షెడ్డు, బోట్ల మరమ్మతు కేంద్రాలు, ఐస్ ప్లాంట్, శీతల గిడ్డంగి తదితర వసతులు కల్పించాలి.. బ్రేక్ వాటర్ వాల్, టెట్రాపాడ్స్, భవన నిర్మాణ పనులు పూర్తికాలేదు. గత ప్రభుత్వం గుత్తేదారు సంస్థకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణం నెమ్మదించింది. సమస్య ఎక్కడుంది?: చేపల రేవు 58.54 ఎకరాల్లో నిర్మించడానికి సిద్ధమైతే.. 28 ఎకరాలు నిర్మాణ సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. హార్బర్ నిర్మాణంలో భాగంగా సముద్రం లోపలికి రెండు వైపులా రాతి కట్టడాలు నిర్మించడంతో కెరటాల ప్రభావం తగ్గి.. 12 ఎకరాల వరకు భూమి వినియోగంలోకి వచ్చింది. మరో 8 ఎకరాలపై వివాదం నెలకొనడంతో నిర్మాణం ముందుకు కదల్లేదు. మత్స్యకారుల పరిస్థితి ఏమిటి..?: చేపలరేవు అందుబాటులోకి వస్తే 2,500 వరకు పడవలు నిలపవచ్చు. 1.10 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు మత్స్య సంపద సేకరించే వీలుంది. 50 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధికి ఆస్కారం ఉంటుంది. వలలు అల్లుకోడానికి, చేపలు ఎండబెట్టుకోడానికి, వేటకు వెళ్లి పట్టిన చేపల నిల్వకు వసతులు సమకూరుతాయి. రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు.. 90 శాతం నాబార్డు వాటా రుణం, కేంద్ర ప్రభుత్వ మత్స్యకార మౌలిక వసతుల అభివృద్ధి నిధులు జోడించి చేపల రేవు నిర్మాణం పూర్తిచేయాలి. కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టుల సమీక్షలో అమీనాబాద్ చేపలరేవు చర్చకు వచ్చింది. న్యాయపరమైన చిక్కుల్లో ఉన్న స్థలం జోలికి వెళ్లకుండా అందుబాటులో ఉన్న భూమితో ప్రాజెక్టు పూర్తిచేయాలన్న నిర్ణయానికి వచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దీనిని పూర్తిచేస్తానని హామీ ఇవ్వడం..ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించడంతో మత్స్యకారుల్లో ఆశలు నెలకొన్నాయి.

# తెల్లబంగారానికి చీడపీడలు



పులివెందుల:తెల్లబంగారంగా చెప్పుకునే పత్తి పంటను చీడ, పీడలు వెంటాడుతున్నాయి. పత్తి పంటకు తెగులు సోకడం, లద్దెపురుగు విజృంభిస్తుండడంతో రైతులకు శాపంగా మారింది. ప్రతి చేలో ఏదోక రోగం సోకి పంట దెబ్బతింది. ఈ ఏడాది ఎండు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. అంతేకాక దాదాపు నెల రోజులపాటు వర్షం లేకపోవడంతో ఆకులు ఎండి రాలిపోయాయి. డిసెంబరు వరకు పచ్చగా ఉండాల్సిన పొలాలు నెల ముందుగానే ఆకులు రాలి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదలు కాసిన కాయలు గింజ కట్టకుండానే పగిలాయి. ముందుగా పగిలిన పత్తి బరువు తూగదని రైతులు అల్లాడిపోతున్నారు. పదిహేను రోజుల కిందట వర్షం ఉంటే పూతంతా కాతగా మారేది. చెట్లు ఎండిపోయాక వర్షం కురిసిందని, ఈ వానతో ప్రయోజనం లేదంటున్నారు. మూడు సార్లు పత్తి ఏరాల్సి ఉండగా, ఒకే దఫాతో పత్తి సేకరణ పూర్తయ్యేలా ఉందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పత్తిలో లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంది. మాయదారి చీడ రైతుల ఆశలను తొలిచేసింది. కాయలు పెరిగే దశలో పురుగు ఎక్కువకావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రోజుల వ్యవధిలోనే ఆకు, పూత, పిందె, కాయలను తినేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పురుగు నియంత్రణకు రైతులు పాడరానిపాట్లు పడుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మందులు స్ప్రే చేస్తున్నారు. గతంలో ఒకేసారి పురుగు మందు స్ప్రే చేస్తే లార్వా నుంచి పురుగుల వరకు నాశనం అయ్యేవి. పురుగులను అదుపు చేసేందుకు ఒక్కో రైతు మూడు సార్లు మందులు పిచికారీ చేశారు. మందు స్ప్రే చేసిన వారం పదిరోజుల్లో చేలల్లో పురుగులు మళ్లీ కనిపిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. పెరిగిన విస్తీర్ణం.. తగ్గనున్న దిగుబడిఈ సీజన్‌లో జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది 12 వేల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం పెరిగింది. సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ప్రతికూల పరిస్థితులు, చీడపీడల కారణంగా దిగుబడులు తగ్గనున్నాయి. చెట్టుకు వందకుపైగా కాయలు ఉండాలి కానీ.. 20 నుంచి 25 మాత్రమే ఉన్నాయి. ఉన్న కాయలు కూడా సైజు పెరగడం లేదని అంటున్నారు. సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. అలాంటిది 5 నుంచి 6 క్వింటాళ్లు దిగుబడి రావడమే కష్టమని రైతులు అంటున్నారు.సగం చేను ఎండిపోయిందినాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశాను. మొదట మంచి గా ఎదిగింది. పదిహేను రోజుల కిందట తెగులు సోకింది. వారం పది రోజుల్లోనే సగం చేను ఎండిపోయింది. మిగతా చెట్లు కూడా వడలిపోతున్నాయి. ముం దుగా కాసిన కాయలే తప్ప, ఆ తర్వాత వచ్చిన పూత కాత రాలిపోయింది. ఏటా మూడు సార్లు పత్తి ఏరే వాళ్లం.. ఈ సారి ఒక్క సారికే చేను ఖాళీ అయ్యేలా ఉంది.- గంగమ్మ, పత్తి రైతు, పెర్నపాడు, వేముల మండలం లద్దె పురుగు లొంగడం లేదుపొగాకు లద్దెపురుగు పత్తికి తీవ్రంగా నష్టం చేస్తోంది. ఈ ఏడు వర్షాలు లేక చేలు సరిగ్గా ఎదగనే లేదు. పూత, కాతను దక్కించుకుందామంటే లద్దె పురుగు దాపురించింది. పురుగులు ఆకులను మేసి జల్లెడలా మారుస్తున్నాయి. రెండుమూడు రోజుల వ్యవధిలోనే చేనంత మేసేస్తున్నాయి. పూత, గూడ, కాయలను తినేస్తున్నాయి. ఇప్పటికి మూడు సార్లు పురుగు మందు పిచికారీ చేశాను. మందుకు పురుగులు లొంగడం లేదు. పురుగు మందులకు వేలకు వేలాది రూపాయలు ఖర్చవుతోంది.- నాగేశ్వర్‌రెడ్డి, రైతు, లింగాలవర్షాభావంతో తగ్గిన దిగుబడినాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నా.. వర్షాలు మొదట్లో మంచిగా కురిశాయి. దీంతో చెట్లు ఏపుగా పెరిగినా కాయలు లేవు. కొంత పూత దశలో ఎండ వేడికి రాలిపోగా.. మరికొన్ని కాయలు వచ్చిన తర్వాత రాలిపోయాయి. చెట్టుకు 20 కాయలకు మించి లేవు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు

# ప్రైవేటు పాఠశాల కోసం పార్కు అభివృద్ధా...?



పీఎం పాలెం,:ఇళ్ల ముందు పార్కులు అభివృద్ధి చేయాలని ప్రజలు ఎన్నిమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోని జీవీఎంసీ అధికారులు.... ఓ ప్రైవేటు పాఠశాల విన్నపంతో పార్కు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన జీవీఎంసీ పార్కు స్థలం ఉంది. దీనికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు క్రీడా మైదానం లేదు. పలువురు తమ పిల్లలు శారీరక క్రీడలకు దూరమవుతున్నారని సంబంధిత పాఠశాలలో చేర్పించేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో పాఠశాల యాజమాన్యం జీవీఎంసీ అధికారులతో అంతర్గత చర్చలు జరపడంతో వారు సైతం పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వెంటనే దీని అభివృద్ధికి సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం. త్వరలోనే పలు క్రీడా పరికరాలతో పార్కును సిద్ధం చేస్తారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ రెండు రోజుల క్రితం పార్కు ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రత చర్యలు పూర్తి చేసింది. పాఠశాల యాజమాన్యం లోతట్టుగా ఉన్న పార్కులో మట్టిని వేసి చదును పనులు చేసింది. ఇదే ప్రాంతంలో జనావాసాల మధ్య విశాలమైన రెండు పార్కులను అభివృద్ధి చేయాలంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ పార్కు విషయంలో జీవీఎంసీ అధికారులు అత్యుత్సాహం చూపడంపై విమర్శలు వస్తున్నాయి.

# నిర్వాసితుల భూములను కాపాడాలి



ముద్దనూరు: అన్యాక్రాంతమైన గండికోట నిర్వాసితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నిర్వాసితులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, డివైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో కలిసివారు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ గండికోట నిర్వాసిత ప్రజలకు ప్రభుత్వం ముద్దనూరులోని చౌటిపల్లె గ్రామంలో కేటాయించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. నిర్వాసితులకు ముద్దనూరులోని మంగపట్నం రెవెన్యూ పొలంలో కేటాయించిన భూములకు జిల్లా అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో ఆ భూములు స్థానికులు, కొందరు అక్రమార్కులు, రాజకీయ నాయకులు వందలు ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చౌటిపల్లి గ్రామం నిర్వాసితులకు కోసం అప్పటి ప్రభుత్వం 2010లో 869 ఎకరాల భూమి కేటాయించి, కంప చెట్లు, పొదలు తొలగించేందుకు రూ. 31,29,696 ఖర్చు చేసిందన్నారు. ఇప్పటికే అసైన్ మెంట్ ఆమోదం పొందిన భూములకు పట్టాలు మంజూరు చేయాల్సింది ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్వాసితుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అన్యాక్రాంతమైన భూములను కూటమి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని నిర్వాసితులందరికీ, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ. 3.5 లక్షలు ఇవ్వలేదన్నారు. నిర్వాసితులు అధికారులను అడిగితే బడ్జెట్ లేదని దాటేస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 12 లక్షల అమలు చేస్తామని వాగ్దానం చేశారన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిర్వాసితులను కలుపుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చౌటపల్లి నిర్వాసితులు రామలింగారెడ్డి యోహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురునాథ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలినీడలు




మార్కాపురం: మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గత మూడు నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ కూడా యంత్ర సామగ్రిని తరలించే పనిలో ఉంది. మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోతుందేమోనని పశ్చిమ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్కాపురం ప్రాంతం వైద్య రంగంలో పూర్తిగా వెనుకబాటులో ఉంది. మెరుగైన వైద్యం కోసం వందల కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఆపద సమయాల్లో అత్యవసర సేవలు అందుబాటులో లేక దూర ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఒంగోలు, గుంటూరు, విజయవాడ, కర్నూలు నగరాలకు చేరేందుకు గంటల పాటు సమయం పట్టేది. ఈ లోగా ఎందరో రోగులు మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత వైసిపి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అవసర మని గుర్తించింది. అందుకోసం మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద 53 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం రూ.473 కోట్లు కేటాయిం చింది. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ కంపెనీ దక్కిం చుకుంది. నిర్మాణ పనుల ను అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కరోనా సమయంలో వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మార్కాపురం ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అత్యవసరమని తలచిన ప్రభుత్వం 2024 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. మెగా కంపెనీ కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసింది. 30 శాతానికి పైగా పనులు పూర్తి చేసింది. పూర్తి స్థాయిలో పనులు పూర్తవ్వాలంటే మరో రెండేళ్ల పాటు సమయం పట్టనుంది. ముందుగా నిర్ణయించిన 2024 సెప్టెంబరులో మెడికల్ కళాశాలను నిర్వహణలోకి తీసుకురావాలనే సంకల్పంతో మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సర్వజన వైద్యశాలగా మార్పు చేశారు. ఆ వైద్యశాలలో కొన్ని భవనాలు నిర్మించారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన వసతు లన్నీ కల్పించారు. కొంద రు వైద్యులను, వైద్య సిబ్బందిని నియమిం చారు. ఇక్కడ పరిస్థితు ల దృష్ట్యా మెడికల్ కళాశాలను నిర్వహించా లని కోరు తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరిన సంగతి తెలిసిందే. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ఓటమిపాలైంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలల నిర్మాణం తాత్కాలికంగా నిలుపుదల చేసింది. అందులో మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఉంది. మొత్తానికి మూడు నెలలుగా నిర్మాణ పనులు ముందుకు సాగలేదు.

ఈ పాటికే మెడికల్ కళాశాలకు సంబంధించిన అనేక భవనాలు పూర్తి చేసుకున్నాయి. చుట్టూ ప్రహారీ గోడ కూడా నిర్మించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికార పార్టీ నేతలు ఎలాంటి ప్రకటనా చేయకపోవడంతో ప్రజల్లో అపనమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు దక్కించుకున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలిసింది. బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం.

# ఉపాధిహామీ పథకం అంతా సక్రమమే..!



తిరుపతి :జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గత వైకాపా పాలనలో ఇంట్లో ఉన్నా ఎంచక్కా వారి ఖాతాల్లోకి ఉపాధి నిధులు జమయిన దుస్థితి. నేతల ఒత్తిడి తోడు అధికారుల అవినీతితో ప్రజాధనం రూ.కోట్లలో పక్కదారి పట్టింది. సామాజిక తనిఖీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకొనే అధికారులు.. పథకంలో జరిగిన తప్పిదాలు అరకొరగా బయట పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారడం, ప్రజల నుంచి ఫిర్యాదులు అందడం, కూటమి నేతలు గట్టిగా పట్టుబడుతున్న చోటే అవినీతి, అక్రమాలు స్పష్టంగా వెలుగు చూస్తున్నాయి. వారంరోజుల కిందట కేవీబీపురం మండలం కాత్రపల్లి సచివాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో కుమారస్వామి విచారణ చేపట్టారు. వైకాపా మండల కన్వీనర్, వైకాపా ఎంపీపీ స్వగ్రామం కావడంతో ఐదేళ్లలో భారీ అవినీతి చోటుచేసుకుందంటూ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలతోపాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలు, 20 సంవత్సరాల కిందట గ్రామం విడిచిపెట్టి వెళ్లినవారు ఉపాధిహామీ పనులు చేసినట్లు చూపించి ఎంచక్కా నిధులు పక్కదోవ పట్టించారు. ఏడాది కిందట ఇక్కడ సామాజిక తనిఖీలు చేపట్టినా వారికి ఈ అవినీతి బాగోతం కనిపించలేదా అంటూ విచారణకు వెళ్లిన అధికారులను స్థానికులు నిలదీశారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో మరెన్నో..! కేవీబీపురం మండలం ఓళ్లూరు గ్రామంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తున్న లీలావతి అవకతవకులకు పాల్పడినట్లు స్థానిక సర్పంచి సురేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో ఈనెల 7వ తేదీన ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో కుమారస్వామి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి పీడీకి త్వరలో నివేదిక అందజేయనున్నారు. యర్రావారిపాలెంలో డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ అక్రమాలకే పరాకాష్ఠ. 2023-24లో చేసిన పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు వెల్లడి కావడంతో ఏపీవో ఆశారాణి సహా క్షేత్ర సహాయకులు, కార్యాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ ప్రకటించారు. సామాజిక తనిఖీలు.. మమ.. ఉపాధిహామీ పనుల్లో జరిగిన తప్పిదాలపై నిర్వహించే సామాజిక తనిఖీలుమమ అనిపిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో పలుమండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు ఇదే విషయం స్పష్టం చేస్తున్నాయి. స్థానిక వైకాపా నేతల కనుసన్నల్లో నిధులు పక్కదారి పట్టినట్లు నెలరోజులవ్యవధిలో వచ్చిన ఫిర్యాదులే చెబుతున్నాయి. ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవోవంటి అధికారులు సైతం అయిదేళ్లలో వంతపాడినట్లు స్పష్టమవుతోంది. రికవరీలు ఎంత చూపాలో ముందే నిర్దేశించుకోవడం, ఆవెంటనే చెల్లించడం వంటి చర్యలతో పక్కదోవ పట్టించారు. సామాజిక తనిఖీల్లో ఎక్కడఅవినీతి జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పల మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నివేదికలు ఇంకా అందలేదు. అవినీతి జరిగినట్లు ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.

# చెత్తకుప్పలు ఇలా.. పారిశుధ్యమెలా?




పెద్దతిప్పసముద్రం :పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోయి పరిశుభ్రత ప్రశ్నార్థకం గా మారింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా తయారై పారిశుధ్యమెరుగునకు పెనుసవాలుగా నిలి చింది. గ్రామాల్లో పడిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి సంపదను సృష్టించే విదానాన్ని 2014-19 సంవత్సరాల మధ్యకా లంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పటిష్టంగా అమలు చేసింది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా పంచా యతీలకు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మాణాలు చేపట్టి వాటి నిర్వహణల కోసం గ్రీన అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిచే పని చేయించాల్సిన బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించింది. అయితే 2019 సంవత్సరంలో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న డంపింగ్ యార్డులను పట్టించుకోక పోవడంతో డంపింగ్ యార్డులు నిర్వీర్యమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెత్తాచెదారంతోపాటు మురుగు కాలువల్లో సైతం చెత్తతో పేరుకుపోయాయి. కాగా గ్రీన అంబా సిడర్లకు జీతాలు చెల్లించకపోవ డంతో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలు నిరుపయోగంగా మారి పోయాయి. మండల కేంద్రమైన పీటీ ఎంలో ఉన్న డంపింగ్ యార్డు ఉన్నా పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోసి చెత్తకు నిప్పు పెడుతుండడంతో కాలు ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా బూర్లపల్లె గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికి చెత్తను అందులో వేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇకనైనా ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగవుపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయా గ్రామా ల్లో ఉన్న డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకుని చెత్తనుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పెద్దమండ్యం గ్రామ పంచాయతీలో చెత్త సేక రణ వాహనం మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మూలనప డింది. వివరాల్లోకి వెలితే గత వైసీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ భారత పథ కం ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద పెద్దమండ్యం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనం కేటాయించారు. ఆ వాహనాన్ని ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అయితే గత ఒకటన్నర ఏడాది క్రితం ఆ వాహనం మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వాహనాన్ని పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం కదలేదని పరిస్థితి లో ఉంది.

# ఏనుగుల సంచారంతో భయాందోళన



వంగర: మండలం లోని వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఏనుగుల గుంపు సంచరించింది. ఈ గుంపులో ఆరు ఏనుగుల తో పాటు చిన్న ఏనుగు పిల్ల కూడా ఉంది. ఈ ఏనుగులు ఆయా గ్రామాల్లోని మొక్కజొన్న, వరి, కూరగాయ పంటలను నేలమట్టం చేశాయి. దీంతో ఆయా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగర మండలంలోగల వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే తరలించేలా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు గ్రామాల్లో ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాటిని మండలం నుంచి తక్షణమే తరలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా శ్రీహరిపురం, దేవకివాడ, మద్దువలస, మగ్గూరు, సంగాం, ఓనె అగ్రహారం గ్రామాల్లో కూడా పంటలను నాసనం చేశాయని ప్రస్తుతం ఆ పరిస్థితి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోండ్రు ఆదేశించారు. ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# గ్రామ పంచాయతీలకు జవసత్వాలు



అమలాపురం :గ్రామ పంచాయతీల అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి, నిధులను దారి మళ్లించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయించనుండటంతో జవసత్వాలు రానున్నాయి. పంచాయతీల్లో తాగునీటి వనరులకు సంబంధించిన పథకాలు, చెరువులు, పైపులైన్లు, కుళాయిలు ఎక్కడెక్కడ ఎన్ని, ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలన, జియో ట్యాగింగ్ ఇప్పటికే మొదలైంది. గ్రామాల్లో వివిధ రకాల కొళాయి కనెక్షన్లపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ నెల 12 వరకు పల్స్ సర్వే నిర్వహించనున్నారు. నీటి నాణ్యత, పరిశుభ్రత, భూగర్భ జలాలు, నీటి వనరులను పరిశీలించి లబ్ధిదారు పేరిట యాప్‌లో నమోదు చేస్తారు. పారిశుధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తొమ్మిది అంశాల్లో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. మురుగు కాలువల నిర్వహణ, చెత్త, వ్యర్థాల నిర్మూలన, మురుగు గుంతల పూడ్చివేత, రహదారుల వెంట గడ్డి, తుప్పల తొలగింపు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ వంటివి చేపడతారు. ఎస్‌బీఎం నిధుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన ట్రాక్టర్లు, రిక్షాలు, డస్ట్ బ్లోయర్లు, హైప్రెజర్ క్లీనర్లు, బుష్ కట్టర్లు, ఇన్సినరేటర్లు, చెత్త డబ్బాలు ఉన్నాయా, ఏవిధంగా వినియోగిస్తున్నారనే సమాచారం సేకరిస్తారు. ముగ్గు, బ్లీచింగ్ నిల్వలు, వినియోగంపైనా వివరాలు తీసుకుంటారు. ఏదైనా సామగ్రి కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలపైనా ఆరా తీస్తారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తారు. తడి పొడి చెత్తను వేరుచేసేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమిస్తారు. వీరికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు విడుదల చేస్తారు. వెక్టరు బోరన్ యాప్ ద్వారా వ్యాధులకు కారణమైన వాటిపై సర్వే నిర్వహిస్తారు. మురుగు, చెత్తకుప్పలున్న ప్రాంతాలను ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతి శుక్రవారం డ్రైడే రోజు కార్యక్రమం చేపడతారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం డ్రెయిన్లు, తాగునీటి సరఫరాకు వెచ్చించాలి. గతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ట్రెజరీకి వచ్చేవి. ఇప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేస్తే పంచాయతీలకు బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు ప్లాను (జీపీడీపీ) ప్రకారం నిధులు వెచ్చించాలి. అక్టోబరు 2వ తేదీ నాటికి ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తాం. అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి, మిగిలిన వాటితో వర్మీకంపోస్టు తయారు చేస్తాం.

# చెత్త వాహనాల్లోనూ నొక్కుడే !

భీమవరం:పట్టణాల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న వాహనాలు మున్సిపాలిటీవి కావు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఏజన్సీ ద్వారా వాహనాలు కేటాయించింది. మున్సిపాలిటీలకు వాహ నాలతో సంబంధం లేదు. ప్రతినెలా ఏజన్సీకి వాయిదా రూపంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఈ విధానాన్ని అమలు చేశారు. అవే వాహనాలు ఇప్పటికీ మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నారు. గతంలో ప్రజా?ధనాన్ని దుర్వినియోగం చేశారు. చెత్త పన్ను వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసేవారు. అక్కడ నుంచి నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోయేవి. ప్రభుత్వమే ఏజన్సీకి సొమ్ములు చెల్లించేది. ఇలా ప్రతినెలా వాయిదాలు చెల్లించేలా ఏజన్సీతో గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని వెనుక పెద్ద కుంభ కోణమే జరిగిందంటూ ఇప్పుడు కూటమి నేతలు అనుమాని స్తున్నారు. లేదంటే త క్కువ ఖరీదుతో లభ్యమయ్యే వాహనాలకు పెద్ద మొత్తంలో ప్రతినెలా వాయిదాలు చెల్లించడమేమిటని కూటమి ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చెత్తపన్ను వసూళ్లను నిలిపివేసింది. దాంతో వాయిదాలు మొత్తం మున్సి పాలిటీలే చెల్లించే పరిస్థితి నెలకొంది. ప్రతినెలా లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడచిన ఆరు నెలల నుంచి బకాయిలు పేరుకు పోయాయి. భీమవరం మున్సిపాలిటీలోనే రూ. 1.20 కోట్లు బకాయి పడ్డారు.

అంత పెద్దమొత్తంలో చెల్లించేందుకు మున్సి పాలిటీ వద్ద నిధులు లేవు. ఎలా చెల్లిస్తామంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. భీమవరం పురపాలక సంఘమే ఇలా ఆలోచిస్తోందంటే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది.

# సహకార సంఘాలకు బకాయిల భారం!





గుంటూరు: గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీ ఎంఎస్), ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్) సేకరిం చాయి. అయితే వైకాపా ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఆయా ఏజెన్సీలకు కమీషన్ చెల్లించకుండా బకాయి పెట్టింది. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి రెండూ రైతుల సంక్షేమ కోసం పనిచేసే సంస్థలు కావడంతో బకాయిలు ఆ సంస్థలకు భారంగా మారాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు ఊపందుకోవడంతో ఎరువులకు డిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులను డీసీఎం ఎస్, పీఏసీఎస్‌లు క్షేత్రస్థాయిలో సమకూర్చుతుంటాయి. వీటిలో గరిష్ఠ చిల్లర ధరకు ఎరువులు విక్రయించడంతో బహిరంగ మార్కెట్‌లో ఎరు వుల ధరలు పెరగకుండా కట్టడి జరుగుతోంది. అయితే గత వైకాపా ప్రభుత్వం మూడేళ్లు కమీషన్ సొమ్ము చెల్లించకుండా బకాయి పెట్టడంతో ఎరువుల కంపెనీలకు సొమ్ములు చెల్లించి ఎరువులు తెప్పించుకోవడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభావం ఎరువుల సరఫరాపై పడుతుందని ఆయా సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్దతు ధరకు ధాన్యం సేకరించే క్రమంలో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు సామగ్రి, ఉద్యోగులు, కూలీలను పెట్టి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల సంస్థకు అప్పగించారు. ఇందుకు క్వింటాకు రూ.32 ధాన్యం సేకరణ చేసిన డీఎసీఎంస్, పీఏసీఎస్‌లకు కమీషన్‌గా చెల్లిస్తారు. ఈ సొమ్మును ధాన్యం సేకరణ ఏడాది లేదా తర్వాత సీజన్ నాటికి చెల్లింపులు పూర్తిచేసేవారు. అయితే 2020-21 నుంచి ఇప్పటివరకు గత వైకాపా ప్రభుత్వం కమీషన్ చెల్లించకుండా బకాయిలు పెడుతూ వచ్చింది. డీసీఎంఎస్‌కు రూ.11.50కోట్లు, పీఏసీఎస్‌లకు రూ.2కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఎప్పటికప్పుడు కమీషన్ సొమ్ము చెల్లించాలని కోరుతున్నా స్పందన ఉండటం లేదు. అయితే డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలు ధాన్యం సేకరణ చేసిన ఏడాదే కమీషన్ సొమ్ముకు సంబంధించి ఆదాయపు పన్ను, ఇతర పన్నులు కలిపి సుమారు 27శాతం వరకు చెల్లించారు. ఒకవైపు బకాయిలు రాకపోవడం, మరోవైపు ముందస్తు పన్నులు చెల్లించడంతో రెండు విధాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువుల సీజన్ మొదలైనందున వెంటనే బకాయిలు విడుదల చేస్తే కొంత ఊరట లభిస్తుందని కోరుతున్నారు. వైకాపా ప్రభుత్వం చెల్లించకుండా పోయిన బకాయిలు ఇప్పుడు ఆయా సంస్థలకు శాపంగా మారాయి. రైతుకు మేలు చేస్తామని గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం రైతులకు సేవలు అందించే సంస్థలకు బకాయిలు పెట్టి ఆర్థికంగా ఇబ్బందుల్లో నెట్టేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యంలో దళారుల దందా!



తడ:ఒకప్పుడు నెల్లూరు మొలగొలుకులు ఫేమస్. ఆరు నెలల పాటు రైతు శ్రమించి దిగుబడి చేసే ధాన్యం రకమది. దీనిపై అన్నివర్గాల వారు మక్కువ చూపేవారు. తర్వాత సన్నరకాలకు గిరాకి వచ్చింది. అందులో ముఖ్యమైంది బీపీటీ 5224 (బాపట్ల జిలకర) ధాన్యం. ఈ పంట కేవలం 90 రోజుల నుంచి వంద రోజుల్లోపు రైతు చేతికి వస్తుంది. తినేందుకు తియ్యగా.. తృప్తిగా అనిపించే రకం ధాన్యం. ప్రస్తుతం ఈ రకం ధాన్యం ధర పుట్టి రూ.26,450. ఈ రకానికి మార్కెట్లో గిరాకి ఏర్పడింది. ఇటీవల బీపీటీలను పోలిన ఎన్ఎల్ఆర్ 3449 (నెల్లూరు జిలకర) రకం ధాన్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ధాన్యం 80 రోజుల్లోనే చేతికొస్తుంది. పైగా ఎటువంటి తెగుళ్లకు ఆస్కారం లేకుండా రైతు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుంది. నాణ్యత అంతంత మాత్రమే. రుచి ఉండక పోవడంతో ఎవరూ ఇష్టపడడం లేదు. ధరల్లో సైతం భారీ వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 5224 పుట్టి ధర రూ.14,950గా ఉంది. అంటే బీపీటీ రకాలకు, ఎన్ఎల్ఆర్ 5224 రకం ధాన్యానికి మధ్య వ్యత్యాసం సుమారు రూ.11,500గా ఉంది. ఇదే దళారులకు, మిల్లర్లకు అవకాశంగా మారింది. బీపీటీ, ఎన్ఎల్ఆర్ రకాలు చూసేందుకు ఒకేలా ఉంటాయి. రైతులకు, మిల్లర్లకు తప్ప అందులో వ్యత్యాసం గుర్తించడం కష్టం. దీనికితోడు ఈ రెండు రకాల ధాన్యాలను ఆడించి బియ్యం చేస్తే ఇక ఎవ్వరూ కనిపెట్టలేరు. ఇదే దళారులకు అనుకూలమైంది. రైతుల నుంచి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసే దళారులు, మిల్లర్లు కొన్ని ప్రదేశాల్లో ఈ రెండు రకాల ధాన్యాలను కలబోస్తారు. మూడు వంతుల బీజీటీ రకం ధాన్యంలో ఓ వంతు ఎన్ఎల్ఆర్ రకాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఎన్ఎల్ఆర్ రకానికి కూడా బీపీటీ ధాన్యం ధరనే దళారులు వసూలు చేస్తున్నారు. ఈ దందా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో భారీ ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

# సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి సవిత



గోరంట్ల:గోరంట్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో పరిష్కరించాల్సి ఉంది. అన్నింటిపైనా దృష్టి సారించి ఒక్కొక్కటి పూర్తి చేస్తామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా మొదటిసారి గోరంట్ల మండలంలో ఆమె పర్యటించడంతో జనం నీరాజనం పలికారు. మల్లాపల్లిలో ఆపిల్‌పండ్ల గజమాలతో సత్కరించారు. గుమ్మయ్యగారిపల్లి కూడలిలో అంగన్‌వాడీ సిబ్బంది స్వాగతం పలికి మంత్రితో కలిసి కేకు కట్‌చేశారు. కోరేవాండ్లపల్లి ప్రాథమికోన్నత, గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రాతపుస్తకాల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. గౌనివారిపల్లిలో చౌకధరల దుకాణం ప్రారంభించారు. అనంతరం గోరంట్లకు చేరుకుని ఆంజనేయస్వామి కాలనీలో సర్పంచి సరోజబాయి, ఎంపీపీ ప్రమీళ, మాజీ సర్పంచి చంద్రశేఖర్, కార్యదర్శి బాబురావుతో కలిసి సిమెంటు రహదారి, శివాలయం కాలనీలో వెంకటరమణప్ప సొంతనిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారులకు భూమి పూజ చేశారు. పలు కూడళ్లలో ప్రసంగించారు. గోరంట్ల మండల ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైకాపా ప్రగల్భాలను తిప్పికొట్టామన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, మండల నాయకులు ఉత్తమరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, సుబ్రహ్మణ్యం, రఘునాథరెడ్డి, యువశేఖర్, శ్రీనివాసులు, జయచంద్ర, అజ్మతుల్లా, ఉమర్‌ఖాన్, శ్రీధర్, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరపాలక అధికారులపై 'విజిలెన్స్'!




తిరుపతి, : తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ మంత్రి నారాయణ ఆదేశించారు. ఆమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి విభాగపు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజాదర్బార్ (ఆర్టీజీ)లో భాగంగా మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. ఈక్రమంలో మంత్రి నారాయణకు తిరుపతి కార్పొరేషన్లోని అవినీతి అధికారుల గుట్టు విప్పాలని మంత్రి లోకేశ్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నారాయణ నిర్ణయం తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో గుబులు పట్టుకుంది. తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. రూ.4వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్టు అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో తుడా వేయాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పక్కా ప్రణాళికతో తెరపైకి తీసుకొచ్చి స్థలాలు కోల్పోయిన వారి పేర్లతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. అగ్రికల్చర్, రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధి పొందారు.

వైసీపీ నేతల జేబుల్లోకి దాదాపు రూ.400 కోట్ల వరకు వెళ్లినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగంలో ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలూ ఉన్నాయి. ఇక గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన అధికారులపై కూడా విచారణ జరగనున్నట్టు తెలుస్తోంది.

# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు




కరీంనగర్ :నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు, నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు కేవలం నివాసిత ఇళ్ల నుంచే చెత్తను క్రమం తప్పకుండా తీసుకెళ్లే అవకాశాలుంటాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో వాణిజ్య సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ ఇళ్ల నుంచి చెత్తను తీసుకెళ్లేందుకు మొండికేస్తున్నారు.

# కబ్జాదారుల ఆగడాలకు ముకుతాడు



పెద్దపల్లి కలెక్టరేట్: ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రూ.కోట్ల విలువైన భూములు హరతికర్పూరంలా కరిగిపోతున్నాయి. చెరువు శిఖం భూములు కనుమరుగవుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, గనుల శాఖలను భాగస్వామ్యం చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఎక్కడ అడుగు స్థలం కబ్జాకు గురయినా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు భూముల కబ్జాపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక నుంచి ఎక్కడ చిన్న కబ్జా జరిగినా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వరం విచారణ చేపడతారు.శిథిలమైన ప్రభుత్వ భవనాలు, భూసేకరణ చేసిన భూములు, ప్రభుత్వ స్థలాల్లో అంగుళం కబ్జాకాకుండా నిరంతరం పర్యవేక్షించనున్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో హద్దులు నిర్ణయిస్తారు.గత కొన్నాళ్లుగా చెరువులు, కుంటల శిఖం భూములు రీసర్వేకు నోచుకోవడంలేదు. ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నా. .అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

# అక్కరకు రాని అభివృద్ధి పనులు



గోదావరిఖని: అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితుల్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

మిగతా గద్దెలపై వ్యాపారాలు చేసుకునే వారు ఎండ, వానలకు గొడుగులను రక్షణగా పెట్టుకుంటున్నారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ భవనంపై అంతస్తులో నిర్మించిన షెడ్లను వారాంతపు సంతలో నిర్మించి ఉంటే వ్యాపారులు,ప్రజల ఇక్కట్లు తప్పడంతో పాటు నిధులు సద్వినియోగమైన ట్లుగా ఉండేది. ఇప్పుడేమో మార్కెట్ పై అంతస్తులో నిర్మాణాలు నిరుపయోగమై నిధులు వృథా కాగా వారాంతపు సంతలో పాట్లు తప్పడం లేదు. నిరుపయోగ నిర్మాణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం. నిధుల లభ్యత ప్రకారంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే చొరవతో రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధిలో రామగుండం ఆదర్శంగా నిలవనుంది.

# కాలుష్యం చెర.. వీడేదెన్నడు?



జగిత్యాల:నీటి వనరులు, భూగర్భ జలాలను మురుగు నీరు కలుషితం చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేయడం, రీసైకిల్ చేసిన జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదిలే దిశగా స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రాష్ట్రంలోని అన్ని పురపాలికల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు(ఎస్‌టీపీ)లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఎస్‌టీపీల నిర్మాణం కోసం తమవంతు వాటాగా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కింద నిధులు కేటాయించేలా పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి జిల్లాలో సిరిసిల్లలో అప్పటికే పనులు ప్రారంభం కాగా మిగతా 13 మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండేళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. పరిపాలన అనుమతులు, రాష్ట్ర వాటా కింద నిధులు కేటాయింపులో జాప్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎస్‌టీపీల ఏర్పాటు కోసం పట్టణ జనాభా ఆధారంగా రోజుకు సగటున వినియోగించిన నీటిని లెక్కిస్తారు. ఒక వ్యక్తి రోజుకు సగటున 135 లీటర్ల నీరు వినియోగిస్తారని అంచనా. వినియోగించిన నీరు కాలువల్లో ప్రవహిస్తూ శివారు ప్రాంతాలకు చేరేలోపు ఇంకిపోవడం, ఆవిరి అవుతుంటుంది. ఇదంతా 30 శాతం వరకు ఉంటుండగా, తక్కిన మురుగునీటి అంచనాకు అనుగుణంగా ఎంత సామర్థ్యంతో ఎస్‌టీపీ నిర్మించాలనేది ఖరారు చేస్తారు. ఇందుకోసం పట్టణంలో కాలువల ద్వారా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ఎస్‌టీపీ నిర్మించేందుకు, సామర్థ్యానికి అనుగుణంగా 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారు. కాలువల ద్వారా వచ్చిన మురుగునీటిని ఎస్‌టీసీలోకి తరలించేందుకు వీలుగా అనుసంధాన( ఇంటర్‌సెప్షన్) పైపులైన్ నిర్మిస్తారు. పైపులైన్ ద్వారా తరలించిన మురుగునీటిని ఎస్‌టీపీలో శుద్ధి చేస్తారు. అనంతరం శుద్ధ జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదులుతారు. మురుగునీరు కారణంగా కాలుష్యమవుతన్న నదులపై జాతీయ స్థాయిలో చర్యలకు ఉపక్రమించిన జాతీయ హరిత ప్రత్యేక న్యాయస్థానం(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్), రెండో ప్రాధమ్యంగా రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలపై దృష్టిసారించింది. ఈ క్రమంలో సత్వరం సక్రమమైన చర్యలు తీసుకోకుంటే భారీ జరిమానా విధిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌బీఆర్( సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్) సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌టీపీలు నిర్మించేందుకు సన్నాహాలు చేసింది. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు సైతం సిద్ధం చేశారు. ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణలో చేపట్టే ఎస్‌టీపీల నిర్మాణాలు రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం గతేడాదే ఆమోదం తెలిపినప్పటికీ పరిపాలన అనుమతులు, నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు రూ.145 కోట్లు అవసర మని అంచనాలు రూపొందించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.69 కోట్లు, రూ.77 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఇవి కాకుండా బల్దియాల పరిధిలో కాలువలు సక్రమంగా లేకపోవడం, రహదారులు వెడల్పుగా లేని ప్రాంతాల్లో భూగర్భ కాలువలు నిర్మించి ఎస్‌టీపీలకు అనుసంధానించాలని ప్రజాప్రతినిధుల నుంచి వినతులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో 201 కి.మీ మేర భూగర్భ కాలువలు నిర్మిం చాల్సి ఉంటుందని నిర్ధారించారు. వీటికి ఒక్కో కి.మీ కనీసం రూ.70 లక్షల చొప్పున రూ.141 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనాకు వచ్చారు. వీటికి కేంద్ర ప్రభుత్వం వాటా విషయంలో స్పష్టత లేదు.

# గ్రీన్‌సిటీలో పెచ్చుమీరిపోతున్న అక్రమాలు



మంచిర్యాల:మున్సిపాలిటీకి అప్పగించిన రోడ్లను సైతం ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారు. కార్మెల్ స్కూల్ నుంచి గ్రీన్‌సిటీకి వెళ్లే ట్కప్లె ఓవర్ గోడ పక్కనే రోడ్డు ఉంది. ఆరోడ్డు పక్కనే ఉన్న కొద్ది పాటి స్థలం(ఈ స్థలం లే-అవుట్ చేసినప్పుడు రోడ్డు కింద మున్సిపాలిటీకి అప్పగించారు)లో రెండు రూమ్‌లు నిర్మించేందుకు ఓవ్యక్తి సిద్ధమయ్యాడు. గ్రీన్‌సిటీలో బట్టలు ఇస్త్రీ చేస్తూ, ఇండ్లలో పాచి పనులు చేసే వ్యక్తి కుటుంబానికి ట్కప్లె ఓవర్ గోడ పక్కన ఉన్న ల్యాండ్‌ను గ్రీన్‌సిటీలో ఉండే ఓ పెద్ద మనిషి విక్రయిం చినట్లు తెలిసింది. సదరు వ్యక్తి తన ఊరిలో ఉన్న కొద్దిపాటి స్థిరాస్తులు విక్రయించి రూ.4 లక్షలు ఇచ్చికొన్నట్లు సమాచారం.

ఆ స్థలంలో ముందు చిన్న టేలా పెట్టుకున్నాడు. ఆపై అదే స్థలం(మున్సిపాలిటీ)లో శనివారం ఉదయం రూమ్‌లు కడుతున్నారనే సమాచారమందుకున్న 'నమస్తే తెలంగాణ' అక్కడకి వెళ్లి ఫొటోలు తీసింది. అదే సమయంలో అక్కడికి టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం వచ్చారు.

విషయం తెలుసుకున్న పెద్ద మనిషి తనపైకి ఎక్కడ వస్తుందోనని సాయంత్రం నిర్మించిన పునాది నుంచి రాళ్లు తీసి రాళ్లవాగు ప్రహరీ పక్కన పెట్టేశారు. దీంతో ఆ బరువు తట్టుకోలేక రాళ్ల వాగు ప్రహరీ 30 మీటర్ల నుంచి 35 మీటర్ల వరకు కూలిపోయి.. వాగులో పడిపోయింది.

దీంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే మార్గంలో ఇలా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అత్యాశకుపోయి రాళ్లవాగు ప్రహరీ కూలేందుకు కారణమైన వ్యక్తులపై మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది వేచి చూడాలి.

ఉదయం ఈ అక్రమ కట్టడాన్ని పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకుందామని 'నమస్తే తెలంగాణ' వారిని సంప్రదించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు..

# అసంపూర్తి పనులు..
# మౌలిక వసతుల కరవు..?



పెద్దపల్లి :సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి, ఆట స్థలాలు అందుబాటులో లేవు. బడుల్లో ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వేసవి సెలవుల తర్వాత నేడు పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.


అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రెండేళ్ల క్రితం మన ఊరు-మన బడి కింద 191 పాఠశాలల్లో రూ.కోట్ల నిధులతో హడావుడిగా పనులు ప్రారంభించినా పావలా వంతు ప్రగతి పూర్తికాలేదు. మండలానికి రెండు ఆదర్శ పాఠశాలల్లో నిర్మాణం తప్పా మిగిలిన చోట్ల ముందడుగు పడలేదు. నిధుల కొరత, ఇతర కారణాలతో ప్రగతి ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల 531 పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పర్యవేక్షణలో చేస్తున్న ప్రగతిలో అదే నిర్లక్ష్యం కొనసాగుతోంది.

# అర్హత ఉన్నా రుణమాఫీ
# మాఫీకి నోచుకోని రైతన్న..?



హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ గందరగోళంగా మారింది. అర్హత ఉన్న రైతులు కూడా రుణమాఫీకి నోచుకోవటం లేదు.అడ్డగోలు నిబంధనలతో కోతలు పెడుతూ మెజారిటీ రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రుణమాఫీఎందుకు కాలేదో చెప్పాలంటూ ఏఈవోలు, బ్యాంకు అధికారులను నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. మొన్న వరంగల్‌లో, నేడు ఆసిఫాబాద్‌లో రైతులు బ్యాంకులఎదుట ధర్నాకుదిగారు. రైతులకు సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పైనుంచి వచ్చిన జాబితా ప్రకారమే రుణమాఫీ చేస్తున్నామని చెప్తున్నారు. దీంతో రుణమాఫీ ప్రక్రియ రైతుల్లో గందరగోళం నింపింది. తమకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలియక రైతులు అయోమయానికి, ఆందోళనకు గురవుతున్నారు. రుణమాఫీకి సంబంధించి కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, ఇందులో 70 లక్షల మందికి రుణ ఖాతాలు ఉన్నాయని, వీరందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. కానీ అమల్లోకి వచ్చేసరికి మాత్రం అర్హుల సంఖ్యలో అడ్డంగా కోతపెట్టేశారు. సీఎం చెప్పిన ప్రకారం 70 లక్షల మందికి రుణమాఫీ కావాలి. కానీ ప్రభుత్వం కేవలం 32 లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం ప్రభుత్వం అత్యంత కఠిన నిబంధనలు అమలు చేసినట్టు సమాచారం. అంటే దాదాపు అర్హులైన 40 లక్షల మంది రైతులకు రుణమాఫీలో ప్రభుత్వం మొండి చేయి చూపింది. రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికమన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ తర్వాత అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మూడు నిబంధనల ఆధారంగా రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు రుణమాఫీ చేయడం లేదు. దీంతోపాటు ఆదాయ పన్ను చెల్లించే వారికి కూడా రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రుణమాఫీలో ప్రభుత్వం చేయి చూపింది. ఈ మూడు నిబంధనల ఆధారంగా ఆయా కుటుంబాల్లోని ఒక్కరికి కూడా రుణమాఫీ చేయడం లేదు. ఈ మూడు నిబంధనల కారణంగానే మెజారిటీ రైతులు రుణమాఫీకి దూరమైనట్టు తెలిసింది.

# యువతలో మార్పు తెచ్చేందుకు
# 'మిషన్ పరివర్తన్'..




నల్లగొండ: డ్రగ్స్, గంజాయికి దూ రంగా ఉండేలా యువతలో మార్పు తెచ్చేందుకే 'మిషన్ పరివర్తన్' అని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నా రు. జిల్లా వ్యాప్తంగా గంజాయి తాగుతూ పట్టుపడిన 60మంది యువకులకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసశాఖ జిల్లాను గంజాయి, మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు 'మిషన్ పరివర్తన్' పేరుతో యువతలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నించడం గొప్ప విషయమన్నారు. మనిషి జీవితంలో 15-30 ఏళ్ల వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే దశలో మాదక ద్రవ్యాలకు బానిసవడం ద్వారా జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్ల ల నడవడిక, వ్యవహార శైలిపై శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు వ్యసనాలకు బానిసలు కాకుండా తొలుత తల్లిదండ్రుల్లో అవగాహన రావాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసస్టేషన్ల పరిధిలో గంజాయి టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రోజూ డ్రంకెన్ డ్రైవ్‌లా గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామ న్నారు. ఒకసారి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందన్నారు.

గంజాయి తీసుకునేవారికి ఒకటి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పరీక్ష చేస్తామని, మళ్లీ మాదక ద్రవ్యాలు సేవించి పట్టుపడితే ఆరు నెలల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించినా, తీసుకున్నా డయల్ 100, మొబైల్ నంబర్ 8712670266కు గానీ,సంబంధిత పోలీసస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారంఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ప్రముఖసైక్రియాటిస్ట్ డాక్టర్ శివకుమార్ పలువీడియోల ద్వారా యువకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు రమేష్, కొలను శివరాంరెడ్డి, సీఐలు డానియల్‌కుమార్, రవికుమార్, ఆర్ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం



**కరీంనగర్:** ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం డాక్టర్ రజిని ఫెర్టిలిటీ సెంటర్ లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకత ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం ?.1,49,999 లకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు ఈనెల ఒకటవ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారి నుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా %×ఎఫ్%‌ చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నతనం లోనే తండ్రిని కోల్పోయిన మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లిగారి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితమన్నారు వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటి కప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫిజిషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధుమేహమా.. మహిళలూ జాగ్రత్త!



మధుమేహం (డయాబెటిక్) ఆడా మగా, పిల్లలు, పెద్దవారు అనే తేడాలేకుండా అందరికీ వస్తోంది. ఇది రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవటం ఎంతైనా మంచిది. వచ్చిన వారు తగ్గించుకోవటానికి అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషించాలి. ఏదైమైనా పురుషులతో పోలిస్తే మహిళలు ఈ వ్యాధి బారిన ఎక్కువగా పడుతున్నారు. నియంత్రణ విషయంలోనూ పురుషులతో పోల్చితే మహిళలే ఎక్కువగా కష్టపడాల్సివస్తుంది. నిరంతర పర్యవేక్షణ కూడా చేయాల్సివస్తోంది. ఎందుకంటే మహిళల్లో షుగర్ అనేది ఓ జీవనశైలి వ్యాధి మాత్రమే కాదు.

దీని కారణంగా ఇతర ప్రమాదకరమైన వ్యాధులు కూడా వస్తుంటాయి. గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. పురుషులతో పోలిస్తే షుగర్ కలిగిన మహిళలు నాలుగు రెట్లు గుండె జబ్బులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇవే కాకుండా కిడ్నీ వ్యాధులు, ఇతర మానసిక సమస్యలు కూడా మధుమేహం ఉన్న మహిళల్లో అధికంగా ఉంటాయనేది పలు అధ్యాయనాల్లో తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఈ వ్యాధి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవటం ఉత్తమం.

**కారణాలేమంటే..:** రక్తంలో షుగర్ కంట్రోల్ లేకపోవటం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్‌కు శరీరం స్పందించే తత్వం తగ్గిపోతుంది. స్త్రీలలో సెక్స్ పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది. ఇన్సులిన్ సెన్సివిటీ కూడా మహిళల్లోనే అధికంగా ఉంటుంది. శరీరంలో శక్తి సమతుల్యత, గ్లూకోజ్ మెటబోలిజం స్త్రీ, పురుషుల్లో విభిన్నంగా ఉంటుంది. అందువల్లనే చాలామంది మహిళలు రక్తంలో వచ్చే ఇబ్బందులే కాకుండా కొన్ని ప్రత్యేకమైన ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటారు. సాధారణంగా ఇలాంటి వారికి టైప్ 2 డయాబెటిస్ అధికంగా వస్తుంది. 40 ఏళ్లు పైబడిన వారు, అధిక బరువున్నవారు, కుటుంబం లో తల్లిదండ్రులు, లేదా తోబుట్టువులకు షుగర్ ఉన్న వారు, గర్భధారణ సమయంలో, అధికంగా కొలెస్ట్రాల్, పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారు, శారీరకంగా చురుకైన జీవనశైలి లేని వారు ఈ వ్యాధి భారినపడుతుంటారు.

**ఇన్ఫెక్షన్ల ముప్పు:** 100 మందిలో 50 మంది మహిళలు తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి వెజైనా, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవాల్సివస్తోంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవటం, మూత్రాశయంలో మూత్రం పూర్తిగా ఖాళీ కాకపోవటం వల్ల అక్కడ బ్యాక్టీరియా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. వెజైనా దగ్గర ఈస్ట్ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది.

**పీసీఓడీ, పీసీఓఎస్‌తోనూ సమస్యలే:** మహిళల్లో చాలామంది పీసీఓడీ, పీసీఓఎస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 40 శాతం మందికి మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బీపీ, గుండెజబ్బులు, బ్రెయిన్ హెమరేజ్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పీసీఓడీతో సంబంధం ఉంది. ప్రపంచంలోనూ, మనదేశంలోనూ ఈ సమస్యలు తీవ్రంగానే ఉన్నాయి. ప్రతి నలుగురిలో ఒక అమ్మాయి ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు ఉన్నాయి. తొలినాళ్లలోనే దీనిని గుర్తించటం, తినే ఆహారంలో పీచు ఎక్కువగా ఉండేలా చూసుకోవటం, యోగా, స్విమ్మింగ్ వంటివి వ్యాయామాలు చేయటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, బరువు పెరగకుండా చూసుకోవటం ద్వారా ఇలాంటి సమస్యలను నివారించుకోవచ్చు.

**రాకుండా ఉండాలంటే:** %రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో ఉంచుకోవాలి.తగినంత నీటిని తాగాలి.కాటన్ లో దుస్తులు ధరించాలి. మూత్రాన్ని ఆపుకోకుండా జాగ్రత్తపడాలి.గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు గర్భధారణ కూడా కష్టమే. ఒకవేళ వచ్చినా తొలి నెలల్లోనే గర్భస్రావం కావటం, పుట్టే పిల్లల్లో లోపాలు, ప్రి-మెచ్యూర్ డెలివరీ, శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి సమయంలో డాక్టర్ పర్యవేక్షణలో జాగ్రత్తలు పాటించటం ముఖ్యం. సాధారణంగానే మెనోపాజ్‌లో వేడి ఆవిర్లు, మూడ్‌స్వింగ్స్, నిద్రలేమి, ఒత్తిడి, ఆందోళన వంటి ఎన్నో సమస్యలు మహిళలను వేధిస్తుంటాయి. మధుమేహం కారణంగా నెలసరి సమస్యలు, కంటిచూపు తగ్గిపోవటం, కిడ్నీ సమస్యలు వంటివి కూడా మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తాయి.

**ఇబ్బందులు ఇవీ:** మూత్ర సంబంధిత ఇబ్బందులు. రుతుక్రమం దెబ్బతినటం. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీఓఎస్) మధుమేహం లక్షణాలు ప్రతి ముగ్గురిలో ఒకరికి మధుమేహం ఉన్నా తెలియటం లేదు. మొదట్లో పెద్దగా లక్షణాలు కనిపించకపోవటమే దీనికి కారణం. సమస్య పెరిగే కొద్దీ కొన్ని హెచ్చరికలు పొడచూపుతుంటాయి. అతిగా దాహం వేయటం. నోరు ఎండిపోవటం. విపరీతంగా ఆకలి వేయటం. మూత్రం ఎక్కువగా రావటం. అసాధారణ బరువు పెరగటం లేదా తగ్గటం. రక్తంలో గ్లూకోజు పెరిగితే తలనొప్పి, చూపు మసకబారటం, నిస్సత్తువ. తీవ్రమైతే గాయాలు, పుండ్లు త్వరగా మానకపోవటం. తరచూ మూత్రకోశ ఇన్ఫెక్షన్లు గజ్జల్లో దురద పెట్టడం. జననాంగం పొడిబారిపోవటం. లైంగిక కోరికలు తగ్గిపోవటం. ఇవి పాటించటం మేలు. వ్యాయామం చేయటం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవాలి. తాజా పండ్లు, కాయగూరలు ఆహారంలో భాగం చేసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలుండే మొక్కల ఆధారిత ఆహారం మేలు. ఆహారం ఒకేసారి కాకుండా తక్కువమొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఓట్‌మీల్, తృణధాన్యాలు తినాలి. మంచినీటిని అవసరమైనంతస్థాయిలో తీసుకోవాలి. శీతల పానీయాలను మానేయాలి. పీచు ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవాలి.

# యమునా నది చుట్టూ రాజకీయాలు



న్యూఢిల్లీ, : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్‌ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్తులు బరిలో నిలుస్తున్నారు. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రీవాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు.పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు.ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది.ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

# హిందూపురంలో క్యాంపు రాజకీయాలు

అనంతపురం: రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. టిడిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అంతా ఏకపక్షమే. అందుకే మరోసారి తన మార్కును చూపించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ భావిస్తున్నారు,ఏపీలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. క్యాంపు రాజకీయాలకు తెర లేవనుంది. మున్సిపాలిటీలతో పాటు నగరపాలక సంస్థలకు సంబంధించి చైర్మన్లు, వైస్ చైర్మన్ ల ఎంపిక జరగనున్న సంగతి తెలిసిందే. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న పాలకవర్గాల నియామకానికి ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో చాలా మున్సిపాలిటీలకు సంబంధించి క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తాజాగా హిందూపురం నియోజకవర్గంలో అదే పరిస్థితి నెలకొంది.

హిందూపురం మున్సిపాలిటీకి గత కొంతకాలంగా చైర్పర్సన్ లేరు. అధికారులే మున్సిపాలిటీని నడుపుతూ వచ్చారు. అయితే ఇక్కడ చైర్పర్సన్ ఎన్నికకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇక్కడ వైసీపీకి మెజారిటీ ఉంది. ఈ ఎన్నికలకు ముందు.. తరువాత పరిణామాలు శరవేగంగా మారాయి. అందుకే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. చైర్ పర్సన్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపాలిటీని వైసీపీ గెలుచుకుంది. ఇక్కడ 38 వార్డులకు గాను 30 వార్డులను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ ఎనిమిది వార్డులకు పరిమితం అయ్యింది. దీంతో మున్సిపల్ పీఠం వైసిపి చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల్లో బాలకృష్ణ హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. హ్యాట్రిక్ విజయం సాధించారు. హిందూపురం మున్సిపాలిటీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు బాలయ్య బాబు. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శ్రీకారం చుట్టారు. దీంతో వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు టిడిపి వైపు చూశారు. దీంతో 12 మంది వైసీపీ కౌన్సిలర్లను తన వైపునకు లాగేస్తారు బాలయ్య. దీంతో టిడిపి బలం 20 మంది కౌన్సిలర్లకు చేరింది. మున్సిపాలిటీలో టిడిపికి లైన్ క్లియర్ అయింది.మరోవైపు అక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ తనంతట తాను రాజీనామా చేయడంతో..

ఎన్నిక అనివార్యంగా మారింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు ఈసీ నిర్ణయించింది. దీంతో తెలుగుదేశం పార్టీ ముందుగానే జాగ్రత్త పడింది. 20 మంది కౌన్సిలర్లతో పటిష్టంగా కనిపిస్తున్న టిడిపి.. వారందరినీ క్యాంపునకు తరలించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న మున్సిపల్ కార్యాలయానికి నేరుగా చేరుకునేలా ప్రణాళిక రూపొందించింది. మొత్తానికైతే హిందూపురం మున్సిపల్ కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని తేలింది.హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి అక్కడ గెలుస్తూనే ఉంది టిడిపి.

ఈ ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ ఓడించాలని వైసీపీ చాలా విధాలుగా ప్రయత్నాలు చేసింది. సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే హిందూపురం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రకరకాలుగా ప్రయోగాలు చేశారు. కానీ అవేవీ వర్కౌట్ కాలేదు. అయితే అప్పట్లో మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్ష విజయం దక్కేసరికి.. సార్వత్రిక ఎన్నికల్లో అదే రిపీట్ అవుతుందని వైసిపి భావించింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతింది. ఇప్పుడు ఏకంగా మున్సిపల్ పీఠాన్ని వదులుకునే పరిస్థితి వచ్చింది


# విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



నర్సంపేట: వృధాగా పడేస్తున్న వ్యర్థ పదార్తలను వినియోగించు కునేందుకు నిర్వహించిన మండలస్తాయి ఆన్లైన్లో జరిగిన పోటిల్లో నర్సంపేట పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.నేషనల్ గ్రీన్ కార్ప్ తెలంగాణ వారి సౌజన్యంలో వరంగల్ జిల్లా విద్యా శాఖ, జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట విద్యార్థులు రియాజ్ సుల్తానా,అఖిలేశ్వర్ , స్పందన, సిరిచందన పాల్గొని జిల్లా,మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించి ప్రశంస పత్రాలాలతో పాటు, రూ. 3000 నగదు అందుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన చుట్టూ రోజువారీగా ఎన్నో పదార్థలను వాడి వృధాగా పడవే స్తున్నామని ఈ లాంటి నైపుణ్యాలను విద్యార్థులు అలవార్చుకుంటే వాటినుండే సంపద సృష్టించిన బావి జీవితాలను కాపాడడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. మన నిత్య జీవితాల్లో ఎదురయ్యేసమస్యలను పరిష్కరించుటకు భౌతిక శాస్రం ఎంతో అవసరం అని తెలియజేసారు.

## ఉత్పత్తిని ప్రకటించిన

# ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎమ్ ఉదయ్ రాజహంస



గోదావరిఖని :రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి-2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము. ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215